
మహబూబ్‌నగర్ వార్త

నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట

## జిల్లాలో టూరిజం అభివృద్ధికి ..
# అన్ని రకాలుగా చర్యలు..!

- వనపర్తికి టూరిజం హరిత హోటల్ మంజూరు..
- సర్వే నెంబర్ 411లో 6.24 ఎకరాల స్థలం కేటాయింపు..
- రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి.

**వనపర్తి ప్రతినిధి,నవంబర్ 28 ప్రభాతవార్త:** వనపర్తి జిల్లా కేంద్రంలో టూరిజం హరిత హోటల్ ఏర్పాటు చేయనున్నట్లు రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం వనపర్తి జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంత్రి, జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాష, ఎస్పీ అపూర్వరావు, జిల్లాలోని వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులతో అభివృద్ధి పనులపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో టూరిజం అభివృద్ధి అన్ని రకాలుగా చర్యలు తీసుకుంటున్నామని ఇప్పటికే


అధికారుల సమీక్షలో పాల్గొన్న రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

టూరిజం స్పాట్ లను ఎంపిక చేసి అభివృద్ధి చేస్తున్నామని ఆయన పేర్కొన్నారు. వనపర్తి జిల్లా కేంద్రంలోని సర్వే నెంబర్ 411లో 6.24 ఎకరాల ప్రభుత్వ స్థలాన్ని హరిత హోటల్ కు జిల్లా కలెక్టర్ కేటాయించినట్లు మంత్రి తెలిపారు. ఈ హోటల్ నిర్మాణంతో విశ్రాంతి భవనాల కొరత తీరనుందని పార్యటకులు, వ్యాపార వర్గాలకు ఎంతో సౌలభ్యంగా ఉంటుందని అన్నారు. జిల్లా కేంద్రానికి వివిధ వ్యాపార షోరూం లు, మెడికల్ ఇంజనీరింగ్ కళాశాలల ఏర్పాటుతో సందర్శకుల తాకిడి పెరిగిందని హరిత ప్లాజా లో చిన్న పిల్లల ఆట స్థలం, రెస్టారెంట్ బాంకెట్ హాల్ నిర్మాణం చేస్తామని అన్నారు. సమావేశంలో జేసీ వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు జేసీ ఆశీశ్ సంగ్వాన్, ఆర్డీఓ పద్మావతి, వనపర్తి మున్సిపల్ చైర్మెన్ గట్టు యాదవ్, మున్సిపల్ కమిషనర్ విక్రం సింహారెడ్డి, మిషన్‌భగీరథ ఈఈ మేఘారెడ్డి, వనపర్తి తహసిల్దార్ రాజేందర్ గౌడ్ తదితరులు ఉన్నారు.

## మైనార్టీ గురుకుల విద్యార్థుల కృషి అభినందనీయం..

**వనపర్తి జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష**

**వనపర్తి ప్రతినిధి,నవంబర్ 28 ప్రభాతవార్త:** తెలంగాణ మైనార్టీ గురుకుల కళాశాలల్లోని వనపర్తి జిల్లా విద్యార్థులు రాణిస్తు జిల్లాకు పేరు తెస్తున్నందున జిల్లా కలెక్టర్ షేక్‌యాస్మిన్ బాష హర్షం వ్యక్తం చేశారు. సోమవారం ఐడీఓసీ జిల్లాకలెక్టర్ ఛాంబర్‌లో తెలంగాణ మైనార్టీ గురుకులవిద్యార్థులు,ఉపాధ్యాయులు -మిగతా2లో..


విద్యార్థులను సన్మానించి అభినందిస్తున్న జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష



- టిఫ్ఫాస్కాన్ సెంటర్ ఏర్పాటుతో గర్భిణీలకు అండ
- సీఎం కెసిఆర్ ప్రతి జిల్లా కేంద్రంలోనూ మెడికల్
- కళాశాల ఏర్పాటు టిఫ్ఫా స్కానింగ్ సెంటర్ ప్రారంభోత్సవంలో మంత్రి శ్రీనివాస్‌గౌడ్

# మెరుగైన వైద్యమే లక్ష్యం..!

**మహబూబ్‌నగర్ బ్యూరో, నవంబరు 28 ప్రభాతవార్త :** నిరుపేదలకు అత్యాధునికమైన వైద్యసేవలు ఉచితంగా అందించి వారికి అండగా నిలబడాలనేదే సిఎం కెసిఆర్ లక్ష్యమని అందుకే కేంద్ర ప్రభుత్వం ఏ మాత్రం సహకరించకపోయినా ప్రతి జిల్లాలోనూ ప్రభుత్వ మెడికల్ కళాశాలలు రాష్ట్ర ప్రభుత్వమే ఏర్పాటు చేస్తుందని రాష్ట్ర ఎక్సైజ్‌శాఖ మంత్రి డా.వి. శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. మహబూబ్‌నగర్ ప్రభుత్వ జనరల్ దవాఖానలో ఏర్పాటు చేసిన రెండు అధునాతన టిఫ్ఫా స్కానింగ్ యంత్రాలను మంత్రి ప్రారంభించారు. 70 ఏళ్లుగా ఉమ్మడి జిల్లాలో గత ప్రభుత్వాలు వైద్య అభివృద్ధికి కనీసం చర్యలు చర్యలు తీసుకోలేదని, ఒక్క ప్రభుత్వ మెడికల్ కళాశాల కూడా ఏర్పాటు చేయలేదని ఆయన గుర్తు చేశారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత రాష్ట్రంలోని మొదటి ప్రభుత్వ మెడికల్ కళాశాలను మహబూబ్‌నగర్‌లోనే ప్రారంభించుకున్నామని తెలిపారు. టిఫ్ఫా స్కానింగ్ కోసం ప్రైవేట్ దవాఖానాల్లో రూ.3 వేల వరకు ఫీజు వసూలు చేస్తున్నారని, ప్రభుత్వ దవాఖానాల్లో ఏర్పాటు చేయడం వల్ల పేద గర్భిణీ స్త్రీలపై భారం పడకుండా కాపాడే అవకాశం ఏర్పడిందన్నారు. ప్రభుత్వ దవాఖానాలో కొత్తగా ఏర్పాటు చేసిన ఈ టిఫ్ఫా స్కానింగ్ సెంటర్ గురించి అందరికి తెలిసేలా ఉచితంగా సేవలు అందిస్తామని తెలిపేలా బోర్డులు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. తెలియక ప్రైవేట్ దవాఖానాల్లో స్కానింగ్ కోసం వెళ్లే గర్భిణీలకు ఈ సమాచారం పత్రికల ద్వారా తెలియజేయాలన్నారు. నిరుపేదలకు ప్రభుత్వ వైద్య సేవలు అండగా నిలిచేలా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. కరోనా వ్యాక్సిన్,మల్టీ డ్రగ్స్ తయారీలో దేశంలోనే నంబర్ వన్ స్థానంలో ఉండి ప్రపంచ


టిఫ్ఫా స్కానింగ్ సెంటర్‌ను ప్రారంభిస్తున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్

దేశాలకు పెద్ద ఎత్తున ఎగుమతులు చేస్తున్న తెలంగాణకు అండగా ఉండాల్సిన కేంద్రం ఆటంకాలు సృష్టిస్తూ అభివృద్ధి చెందకుండా కుట్రలు చేస్తోందని మంత్రి విమర్శించారు. రాష్ట్రానికి ఒక్క మెడికల్ కళాశాల కూడా కేటాయించకపోవడం ఇందుకు ఉదాహరణగా పేర్కొనవచ్చున్నారు. జిల్లా దవాఖాన సూపరింటెండెంట్ డా. రాంకిషన్, జిల్లా వైద్యాధికారి డా. శశికాంత్, డిప్యూటి సూపరింటెండెంట్ డా. జీవన్, ఆర్‌ఎంఓ డా. మొహ్మద్ సిరాజుద్దిన్, దవాఖాన అభివృద్ధి కమిటి సభ్యులు సత్యంయాదవ్, లక్ష్మి, గైనిక్ విభాగం హెచ్‌ఓడి డా. రాధ, కౌన్సిలర్లు షబ్బీర్, కిశోర్, శ్రీనివాస్‌రెడ్డి, వైద్యులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.


ఆసుపత్రిలో మహిళతో మాట్లాడుతున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్


మీడియాతో మాట్లాడుతున్న మంత్రి

### ప్రజావాణి ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించాలి:కలెక్టర్ యాస్మిన్ భాష


ఫిర్యాదులు స్వీకరిస్తున్న కలెక్టర్ యాస్మిన్ బాష

వనపర్తి ప్రతినిధి,నవంబర్ 28 ప్రభాతవార్త: ప్రజావాణి కార్యక్రమం ద్వారా అందిన ఫిర్యాదులను పరిశీలించి సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ షేక్‌యాస్మిన్ బాష అధికారులకు ఆదేశించారు. సోమవారం ఐడీఓసీ ప్రజావాణి సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమానికి ఆమె హాజరయ్యారు. ఈ సందర్భంగా 2లో

### ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించాలి: జిల్లా ఎస్పీ అపూర్వరావు


ఫిర్యాదు దారులతో మాట్లాడుతున్న ఎస్పీ

**వనపర్తి క్రైమ్,నవంబర్ 28 ప్రభాతవార్త:** ప్రజావాణి కార్యక్రమంద్వారా ఫిర్యాదుదారుల నుండి అందిన ఫిర్యాదులను పరిశీలించి సత్వరమే పరిష్కరించాలి జిల్లా ఎస్పీ కె.అపూర్వరావు అధికారులను ఆదేశించా రు. సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని పలు ప్రాంతాల నుండి 8మంది ఫిర్యాదుదారులు వచ్చారు.ఫిర్యాదుదారులతో ఎస్పీ అపూర్వరావు 2లో

### ఫిర్యాదుల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి:జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష


ఫిర్యాదు దారులతో మాట్లాడుతున్న కలెక్టర్

**నారాయణపేట,నవంబరు 28 ప్రభాతవార్త:** ఫిర్యాదుదారుల సమస్యల పరిష్కారానికి మండలాల ప్రత్యేక అధికారులు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అన్నారు. కలెక్టరేట్ కార్యాలయంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన ఫిర్యాదులపై కలెక్టర్ అధికారులతో మాట్లాడారు. వివిధ మండలాల నుంచి వచ్చిన ప్రజల ఆర్జీలను ఆయన స్వీకరించారు. వివిధ సమస్యలపై 2లో

## అభివృద్ధి కార్యక్రమాలను వెంటనే పూర్తి చేయండి..

**రెండు పడక గదులు, రోడ్ల విస్తరణ,జర్నలిస్టుల ఇళ్ల స్థలాలు, అనాధికారిక కట్టడాలపై అధికారులతో మంత్రి నిరంజన్ రెడ్డి రివ్యూ...**

**వనపర్తి ప్రతినిధి,నవంబర్ 28 ప్రభాతవార్త:** వనపర్తి జిల్లాలో చేపడుతున్న వివిధ అభివృద్ధి కార్యక్రమాలు వెంటనే పూర్తి చేయాలని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఆదేశించారు. సోమవారం ఐడీఓసీ సమావేశ మందిరంలో రెండు పడక గదులు, స్థలాలు, రోడ్ల విస్తరణ జర్నలిస్టుల స్థలాలు అనాధికార కట్టడాలు, అమరవీరుల స్థూపం ఏర్పాటు తదితర అంశాలపై ఆయన జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష తో చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కమ్యూనిటీ భవనం ఏర్పాటు చేయాలని, సబ్ స్టేషన్, డీఎస్పీ కార్యాలయం, ట్రాఫిక్ పోలీస్, ఎస్పీ కార్యాలయం వరకు రోడ్డు వేయుటకు చర్యలు తీసుకోవాలని ఆయన జిల్లా కలెక్టర్ కు సూచించారు. డబుల్ బెడ్ రూమ్ ఇళ్లకు విద్యుత్ ఏర్పాటు చేయాలని ఆయన తెలిపారు.


సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

రోడ్ల విస్తరణ వెంటనే పూర్తి చేయాలని, అమరవీరుల స్థూపం ఏర్పాటు చేయడానికి తగు చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. అనాధికార కట్టడాలపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. దాన్యం కొనుగోలులో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన అన్నారు. డ్రగ్ స్టోర్ కు ఏర్పాటుకు స్థలం కేటాయించాలని జిల్లా కలెక్టర్ కు ఆయన ఆదేశించారు. శ్రీరంగాపూర్ జర్నలిస్టులకు స్థలాలను కేటాయించాలని, ఘణపూర్ రెండు పడక గదుల ఇండ్లు, రేవల్లి స్థలాలను అర్హులైన నిరుపేదలకు అందించాలని ఆయన సూచించారు. పనులలో జాప్యం లేకుడా వెంటనే పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కు ఆయన సూచించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష, ఎస్పీ అపూర్వరావు, జిల్లా అదనపు కలెక్టర్ వేణుగోపాల్, ఆర్డీఓ పద్మావతి, మున్సిపల్ చైర్మెన్ గట్టు యాదవ్, ఎంఆర్ఓ రాజేందర్ గౌడ్, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం కెసిర్ పర్యటనలో అన్ని ఏర్పాట్లు చేయాలి..

**బహిరంగ సభ ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి అధికారులను ఆదేశించిన రాష్ట్ర ఎక్సైజ్‌శాఖ మంత్రి డా.వి.శ్రీనివాస్‌గౌడ్**

**మహబూబ్‌నగర్ బ్యూరో, నవంబరు 28 ప్రభాతవార్త :** రాష్ట్ర ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్‌రావు డిసెంబర్ 4న మహబూబ్‌నగర్ జిల్లాలో సమీకృత జిల్లా అధికారుల కార్యాలయ భవన సముదాయం ప్రారంభంతో పాటు, పలు అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాల శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేయనున్న దృష్ట్యా అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ఎక్సైజ్‌శాఖ మంత్రి డా.వి.శ్రీనివాస్‌గౌడ్ ఆదేశించారు. సోమవారం ఆయన ఎంవిఎస్ కళాశాల మైదానంలో రాష్ట్రముఖ్యమంత్రి పాల్గొననున్న బహిరంగ సభ ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి బహిరంగ సభకు హాజరయ్యే ప్రజలు, సదుపాయాలు, ఎంవిఎస్ కళాశాలకు వచ్చే రహదారి, శానిటేషన్, బారికేడ్లు, పబ్లిక్ అడ్రస్ సిస్టం తదితర అన్ని అంశాలపై జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావు, ఎస్పీ ఆర్. వెంకటేశ్వర్లు



సీఎం కెసిఆర్ బహిరంగ సభ ఏర్పాట్లను పరిశీలిస్తున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్

ఇతర అధికారులతో చర్చించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి హాజరు కానున్న బహిరంగ సభకు పెద్ద ఎత్తున ప్రజలు వచ్చే అవకాశం ఉన్నందున తగిన ఏర్పాట్లు చేయాలని చెప్పారు. అలాగే రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రారంభించనున్న సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయం, మిని శిల్పారామం ఆర్చి, పాత కలెక్టరేట్ వద్ద సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రికి - మిగతా2లో..

# ప్రతిభను గుర్తించి ప్రోత్సహించండి..

**విద్యార్థులు గొప్ప శాస్త్రవేత్తలుగా ఎదగాలి: రాష్ట్ర ఎక్సైజ్‌శాఖ మంత్రి డా.వి. శ్రీనివాస్‌గౌడ్**


జ్యోతి ప్రజ్వలన చేస్తున్న మంత్రి


వైజ్ఞానిక ప్రదర్శనను ప్రారంభిస్తున్న మంత్రి


కార్యక్రమంలో మాట్లాడుతున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్

**మహబూబ్‌నగర్ బ్యూరో, నవంబరు 28 ప్రభాతవార్త :** ప్రతి విద్యార్థిలోనూ ప్రతిభ దాగుంటుందని, దాన్ని గుర్తించి ప్రోత్సహించాల్సిన అవసరం ఉపాధ్యాయులపై ఉందని రాష్ట్ర ఎక్సైజ్‌శాఖ మంత్రి డా.వి. శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. సోమవారం మహబూబ్‌నగర్‌లోని ఫాతిమా విద్యాలయంలో ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి విద్యా వైజ్ఞానిక ప్రదర్శనను మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తల్లిదండ్రులు తమ అభిప్రాయాలను పిల్లలపై రుద్దుతున్నారని భవిష్యత్తులో ఏం కావాలో తల్లిదండ్రులే నిర్ణయిస్తున్నారని అన్నారు. మార్కులు తప్ప పిల్లల ఆకాంక్షలను తల్లిదండ్రులు పట్టించుకోవడం లేదన్నారు. కేవలం చదువే కాకుండా సభ్యత, సంస్కారాన్ని, విలువలను అందించాల్సిన అవసరముందన్నారు. మంచికన్నా చెడు తొందరగా పిల్లలను ఆకర్షిస్తోందని, సినిమాలు, సీరియళ్లు, సెల్‌ఫోన్‌ల కారణంగా పిల్లలు దారి తప్పుతున్నారని అన్నారు. డిగ్రీ వరకు పిల్లలు చదువుపైనే దృష్టిని సారించాలని పేర్కొంటూ తెలంగాణా ప్రభుత్వం చదువుకునేందుకు అనేక అవకాశాలను కల్పిస్తోన్నదని, విద్యార్థులు ఈ అవకాశాలను వినియోగించుకుని గొప్ప శాస్త్రవేత్తలుగా ఎదగాలని పిలుపునిచ్చారు. శాస్త్రవేత్తల నిరంతర కృషి ఫలితంగానే ఎన్నో భయంకరమైన వ్యాధులకు సులువైన పరిష్కారం దొరికిందని అన్నారు. చందమామ రావే జాబిల్లి రావే అంటూ అమాయకంగా తినిపించే రోజుల నుండి చందమామపైకి వెళ్లే స్థాయికి చేరుకున్నామని తెలిపారు. అనాగరిక సమాజం నుండి నాగరిక సమాజ వరకు మానవుడి నిరంతర ఆలోచనలే ప్రగతికి దోహదపడ్డాయని మంత్రి అన్నారు. హైదరాబాద్‌కు ధీటుగా మహబూబ్‌నగర్‌ను అభివృద్ధి చేస్తున్నామని భవిష్యత్తులో అనేక అవకాశాలు విద్యార్థులకు లభిస్తాయన్నారు. జిల్లా విద్యాశాఖ అధికారి రవిందర్ అధ్యక్షత వహించారు. మహబూబ్‌నగర్ ఎంపి మన్నె శ్రీనివాస్‌రెడ్డి, జడ్పీ చైర్‌పర్సన్ స్వర్ణసుధాకర్‌రెడ్డి మాట్లాడారు. మున్సిపల్ చైర్మన్ కెసి నర్సింహులు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజేశ్వర్‌గౌడ్, ముడా చైర్మన్ వెంకన్న, డిసిసిబి చైర్మన్ నిజాంపాషా, రైతుబంధు జిల్లా అధ్యక్షులు గోపాల్ యాదవ్, మార్కెట్ కమిటి చైర్మన్ రహమాన్, సిసికుంట జడ్పీటిసి రాజేశ్వరి రాము, జిల్లా సైన్స్ అధికారి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు. ఈ సైన్స్ ఫెయిర్‌లో 240 పాఠశాలల నుండి విద్యార్థులు 342 ప్రదర్శనలు, వైజ్ఞానిక ప్రదర్శనలు ఏర్పాటు చేశారు.


పావురాలను ఎగురవేస్తున్న మంత్రి, ఎంపి జడ్పీ చైర్‌పర్సన్ తదితరులు




విద్యార్థినీ,విద్యార్థుల ప్రదర్శనలను తిలకిస్తున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్

## రైతు ధీక్షను విజయవంతం చేయండి..

**కల్వకుర్తి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కాయితీ విజయ్‌కుమార్‌రెడ్డి**



సమావేశంలో మాట్లాడుతున్న కల్వకుర్తి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కాయితీ విజయ్‌కుమార్‌రెడ్డి

**కల్వకుర్తి, నవంబర్ 28, ప్రభాతవార్త:**పొడు, భూములు, ధాన్యం కొనుగోలు, ధరణి సమస్యలపై, రైతుల రుణమాఫీ, రైతుబంధు, రైతు భీమాతో పాటు రైతు సమస్యలపై టీపీసీసీ పిలుపుమేరకు బుధవారం ఉదయం కల్వకుర్తి పట్టణంలోని ఆర్డీఓ కార్యాలయం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టే రైతు ధీక్షను విజయవంతం చేయాలని కల్వకుర్తి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కాయితీ విజయ్‌కుమార్‌రెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం కల్వకుర్తి పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం రైతులను డిఫాల్టర్లుగా చేసి ఇబ్బందులకు గురి చేస్తుందని, రైతు సమస్యలపై కాంగ్రెస్ పోరాటానికి సమరశంఖం పూరించిందన్నారు. రైతులకు రావాల్సిన రాయితీలు అన్నింటిని ప్రభుత్వం అందించి రైతులకు న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు. బుధవారం చేపట్టే కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు, రైతులు, రైతు కూలీలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో బ్లాక్ ఎస్సీ సెల్ అధ్యక్షులు శేఖర్, బ్లాక్ బీసీ సెల్ ఉపాధ్యక్షులు సైదులుయాదవ్ తదితరులు ఉన్నారు.

## అనారోగ్యంతో బాధపడుతున్న మహిళకు ఆర్థికసాయం



ఆర్థిక సహాయం అందజేస్తున్న ఐక్యత ఫౌండేషన్ సభ్యులు

**కల్వకుర్తి, నవంబర్ 28, ప్రభాతవార్త:** కల్వకుర్తి మున్సిపాలిటిలోని విద్యానగర్‌కు చెందిన కడారి కృష్ణమ్మ గత కొద్ది కాలం నుంచి అనారోగ్యంతో బాధపడుతున్నది. ఐక్యత ఫౌండేషన్ సభ్యులు కడా రి కృష్ణమ్మను సోమవారం పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఐక్యత ఫౌం డేషన్ చైర్మన్, ఎన్‌ఆర్ఐ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి సమకూర్చిన రూ.5వేల ఆర్థిక సహాయాన్ని అందించి కడారి కృష్ణమ్మ కుటుంబానికి అండగా నిలుస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో చౌదర్‌పల్లి వార్డు సభ్యులు శ్రీశైలం, మల్లేష్, శేఖర్, ఐక్యత ఫౌండేషన్ సభ్యులు శ్రీపతి రాజు, ఆవ గణేష్, హసన్, షఫీ, తాండ్ర శేఖర్ తదితరులు ఉన్నారు.

## బలహీన వర్గాల ఆశాజ్యోతి జ్యోతిరావుపూలే...



జ్యోతిరావుపూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న దృశ్యం

**కల్వకుర్తి, నవంబర్ 28, ప్రభాతవార్త:** జ్యోతిరావుపూలే 132వ వర్ధంతి వేడుకలను సోమవారం కాంగ్రెస్ పార్టీ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కాయితీ విజయ్ కుమార్‌రెడ్డి, పట్టణ అధ్యక్షులు చిమ్ముల శ్రీకాంత్‌రెడ్డిలతో కలిసి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జ్యోతిరావు పూలే బడుగు, బలహీన వర్గాల అహర్నిశలు కృషి చేసి మహిళా చైతన్య కార్యక్రమాలు నిర్వహించిన గొప్ప మానవతా మూర్తి అని కొనియాడారు. మహిళల విద్యాభివృద్ధికి నిరంతరం శ్రమించిన మహాపురుషుడని, జ్యోతిబాపూలేను ఆదర్శంగా తీసుకొని వారి అడుగు జాడల్లో నడవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పర్వపాకుల శేఖర్, సైదులుయాదవ్, బీస బాలరాజు, మిర్యాల దామోదర్‌రెడ్డి, ఆంజనేయులుయాదవ్, కరుణ్, ముత్యాల్‌రెడ్డి, గణేష్, రామకృష్ణ తదితరులు ఉన్నారు.

## సిసి రోడ్డు పనులకు భూమిపూజ



సిసి రోడ్డు నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న దృశ్యం

**కొత్తకోట, నవంబరు 28 ప్రభాతవార్త :** పట్టణం లోని ఖాద్రియ మసీద్ వద్ద సిసి రోడ్డు పనులకు జడ్పీ వైస్‌చైర్మన్ వామన్‌గౌడ్, మున్సిపల్ చైర్పర్సన్ సుకేశినిలు సోమవారం భూమిపూజ నిర్వహించారు. సుమారు రూ.9 లక్షలతో నిర్మాణ పనులను చేపడుతున్నారు. అలీం ఇంటి నుండి పాత గోదాం వరకు అస్తవ్యస్తంగా ఉండడంతో ఇట్టి నిర్మాణ పనులను చేపడుతున్నట్లు తెలిపారు. పనులను త్వరితగతిన పూర్తి చేయాలని గుత్తేదారుకు ఆదేశించారు. నిధులు మంజూరు చేసిన ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డికి, ఆ వార్డు కౌన్సిలర్ రామ్మోహన్‌రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి విశ్వేశ్వర్, ఉమ్మడి జిల్లాల అధికార ప్రతినిధి ప్రశాంత్, కౌన్సిలర్లు రాములు యాదవ్, పద్మ అయ్యన్న, ఖాజామైనొద్దిన్, కో ఆప్షన్ సభ్యులు వసీంఖాన్, వహీద్, సుజాత శ్రీనివాసులు, కురుమూర్తి, దేవస్థానం డైరెక్టర్లు శంకర్‌యాదవ్, శ్రీనివాస్‌రెడ్డి, సుభాష్, హనుమంతుయాదవ్, సాజద్‌అలీ, సాదిక్ తదితరులు పాల్గొన్నారు.

## కరాటే పోటీల్లో సత్తా చాటిన కొత్తకోట విద్యార్థులు



పతకాలు సాధించిన విద్యార్థులను సన్మానిస్తున్న దృశ్యం

**కొత్తకోట, నవంబరు28, ప్రభాతవార్త:** జాతీయ స్థాయి కరాటే పోటీలు హైదరాబాద్‌లోని బోడ్ ఉప్పల్‌లో నిర్వహించగా కొత్తకోట పట్టణానికి చెందిన గాడ్స్ ఆన్ వారియర్స్ కరాటే క్లబ్‌కు చెందిన విద్యార్థులు ప్రతిభను చాటినట్లు క్లబ్ ఫౌండర్ ఎస్కె నబీ తెలిపారు. ఈ పోటీల్లో వివిధ రాష్ట్రాల నుండి 1500ల మంది విద్యార్థులు పాల్గొన్నారు. అందులో కటాస్ విభాగం లో రాఘవ, యశ్వంత్, తరుణ్‌లు బంగారు పతకం, అభిరాం, అభినయ్‌తేజ వెండి పతకాలు, బాలికలవిభాగంలో లాస్య బంగారుపతకం, హఫీజ్ వెండి పతకం, కుమితే విభాగంలో హర్షవర్ధన్, పవన్‌తేజ, అరవింద్, మహెందర్, విజయ్‌కుమార్‌లు బంగారు పతకం, భానుప్రకాష్ యాద వ్, అజయ్, దుర్గాప్రసాద్ చారి వెండిపతకాలు సాధించారు. బాలికల విభాగంలో సాయి మహిబాల బంగారు పతకం, మేఘన, రుషిత వెండి పతకాలు సాధించారు. దీంతో పాటు గ్రాండ్ ఛాంపియన్‌షిప్ సాధించినట్లు తెలిపారు. పతకాలను సాధించిన విద్యార్థులను క్లబ్ ఫౌండర్ అభినందించారు.

## పోలీస్ సిబ్బందికి ఉచిత వైద్య శిబిరం..




శిబిరంలో పాల్గొన్న డాక్టర్‌కు మెమెంటోను అందించి అభినందిస్తున్న కమాండెంట్ రాంప్రకాష్

**ఇటిక్యాల, నవంబరు28 ప్రభాతవార్త :** మండల పరిధిలోని ఎర్రవల్లి చౌరస్తాలో గల పదవ బెటా లియన్‌లో పని చేస్తున్న పోలీసు అధికారులకు, సిబ్బందికి సోమవారం 10వ బెటాలియన్ కమాండెంట్ రాంప్రకాష్ ఆధ్వర్యంలో ఉచిత వై ద్యశిబిరం నిర్వహించారు. హైదరాబాద్‌కు చెంది న కాంటినెంటల్ ఆసుపత్రి వారి ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బందికి ఉచిత మెగా వైద్య శిబిరం ఏ ర్పాటు చేశారు. ఈ సందర్భంగా కమాండెంట్ రాంప్రకాష్ మాట్లాడుతూ విధి నిర్వహణలో భా గంగా పోలీస్ అధికారులు, సిబ్బంది ఆరోగ్యం గా ఉంటేనే విధులు సక్రమంగా నిర్వర్తించడానికి వీలు కలుగుతుందన్నారు. ఉచిత మెగా వైద్య శిబిరంను పోలీస్ కుటుంబ సభ్యులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అంతేకాక ఎర్రవల్లి గ్రామ ప్రజలకు కూడా ఉచిత వైద్య శిబిరం కల్పించి మందులను పంపిణీ చేశారు. డాక్టర్లు గైనకాలజిస్టుగా డా. హరిత, కార్డియాలజిస్ట్‌గా డా. సత్యజిత్ గోవిందరావు, ఆర్థోపెడిక్‌గా డా. అరుణ్‌రెడ్డి మెగా వైద్య శిబిరంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ల బృందాన్ని కమాండెంట్ రాంప్రకాష్ అభినందించారు. కార్యక్రమంలో బెటాలియన్ అసిస్టెంట్ కమాండెంట్‌లు అనిల్‌కుమార్, నాగనాయక్, నాగభూషణం, ఆర్‌ఐలు రాజారావు, శ్రీధర్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించాలి: జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష

మొదటిపేజీ తరువాయి భాగం...

ఆమె మాట్లాడుతూ అందిన ఫిర్యాదులను పరిశీలించి వెంటనే పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ప్రజావాణి కార్యక్రమం ద్వారా వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదులను ఆమె స్వీకరించారు. పెన్షన్ల కు సంబందించిన దరఖాస్తులు 09, ఇతర శాఖలకు సంబందించిన దరఖాస్తులు 18 మొత్తం 27 దరఖాస్తులను ఆమె స్వీకరించారు. దరఖాస్తుదారుల సమస్యలను ఆమె అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ డి.వేణుగోపాల్, జిల్లా అధికారులు, తదితరులుపాల్గొన్నారు.

# నాగర్‌కర్నూల్ జిల్లా జెడ్పీ చైర్మన్‌గా ఠాకూర్ బాలాజీసింగ్

### - ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేల అభినందనలు

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, నవంబర్ 28, ప్రభాతవార్త:** నాగర్‌కర్నూల్ జిల్లా జెడ్పీ చైర్మన్‌గా కొనసాగిన తెల్కపల్లి మండల జెడ్పీటీసీ పద్మావతి ఎన్నిక చెల్లదని సుప్రీంకోర్టు తీర్పు ఇవ్వడంతో రాష్ట్ర ప్రభుత్వం జెడ్పీచైర్మన్‌ను ప్రక్కకు పెట్టింది. దీంతో జిల్లా వైస్ చైర్మన్‌గా కొనసాగుతున్న చారకొండ మండల జెడ్పీటీసీ ఠాకూర్ బాలాజీసింగ్‌ను ఇన్‌చార్జి జిల్లా జెడ్పీ చైర్మన్‌గా నియమించారు. సోమవారం ఇన్‌చార్జి జెడ్పీ చైర్మన్‌గా ఠాకూర్ బాలాజీసింగ్ ప్రమాణస్వీకారం చేశారు. ఈ మేరకు జిల్లా అడిషనల్ కలెక్టర్ మనుచౌదరి ఠాకూర్ బాలాజీసింగ్‌ను ఇన్‌చార్జి జెడ్పీ చైర్మన్‌గా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో జిల్లా మంత్రులు, ఎమ్మెల్యేలు శాలువాలతో సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా ఠాకూర్ బాలాజీసింగ్ మాట్లాడుతూ ఇన్‌చార్జి జెడ్పీ చైర్మన్‌గా ప్రమాణ స్వీకారం చేయడం ఎంతో సంతోషకరమన్నారు. జిల్లాలో నెలకొన్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం చేసేందుకు తన వంతు కృషి చేస్తానన్నారు. స్థానిక సంస్థల ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి, ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్‌లు శాలువాలతో సత్కరించి పుష్పగుచ్ఛం అందించి స్వీట్లు తినిపించారు. ఇన్‌చార్జి జెడ్పీ చైర్మన్‌గా ఠాకూర్ బాలాజీసింగ్ బాధ్యతలు చేపట్టడంతో కల్వకుర్తి నియోజకవర్గం నుంచి బాలాజీ సింగ్ అభిమానులు భారీ సంఖ్యలో తరలివచ్చి బాలాజీసింగ్‌ను గజమాల, పూలమాలలు, శాలువాలతో సన్మానించి ఉద్యమ నాయకుడికి అరుదైన గౌరవం దక్కిందన్నారు.



నియామక పత్రం అందజేస్తున్న అడిషనల్ కలెక్టర్ మనుచౌదరి



అభినందనలు తెలుపుతున్న ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి



సన్మానిస్తున్న ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్, పలువురు నాయకులు



ఇన్‌చార్జి జెడ్పీచైర్మన్‌ను గజమాలతో సన్మానిస్తున్న బాలాజీ అభిమానులు

# మహానీయుల ఆశయాలను కొనసాగిద్దాం...

### - జిల్లా ఉపాధ్యక్షులు రావుల శ్రీనివాసులు



కల్వకుర్తిలో జ్యోతిరావుపూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న దృశ్యం



వంగూరులో జ్యోతిరావుపూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న దృశ్యం

**కల్వకుర్తి, నవంబర్28, ప్రభాతవార్త:**యువత మహాత్మా జ్యోతిబాపూలేను ఆదర్శంగా తీసుకొని ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని జిల్లా ఉపాధ్యక్షులు రావుల శ్రీనివాసులు అన్నారు. తెలంగాణ మాల మహానాడు నాగర్‌కర్నూల్ జిల్లా కల్వకుర్తి పట్టణ కేంద్రంలో అధ్యక్షులు సామ నాగరాజు ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిరావుపూలే వర్ధంతి వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఉపాధ్యక్షులు రావుల శ్రీనివాసులు, కల్వకుర్తి నియోజకవర్గ అధ్యక్షులు ఎనుగొండ నరేందర్‌లు హాజరై ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అణగారిన వర్గాల అభ్యున్నతికి జీవితం త్యాగం చేసిన త్యాగ శీలి అని పేర్కొన్నారు. బడుగుల ఆశాజ్యోతి, బహుజన వర్గాల విద్యా ప్రధాత అని కొనియాడారు. స్త్రీ విద్యకు ఆద్యుడని, జ్ఞానం మాత్రమే మనిషిని మార్చుతుందని నిరూపించిన సాత్వికుడన్నారు. మహాత్మా అనే బిరుదు పొందిన భారత సామాజిక విప్లకారుడని కీర్తించారు. కార్యక్రమంలో నాయకులు గోరటి అజయ్‌కుమార్, కనుక భారతి, అలివేలు, పావని తదితరులు ఉన్నారు.

**వంగూరులో...**

బడుగు, బలహీన వర్గాల ఆశా జ్యోతి మహాత్మా జ్యోతిరావుపూలే అగ్రవర్ణాల అణిచివేతకు గురవుతున్న బడుగుల జీవితాల్లో వెలుగులు నింపేందుకు ఎంతో కృషి చేసిన మహనీయులని బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు జువ్వ కృష్ణయ్య, బహుజన సమాజ్ పార్టీ అసెంబ్లీ అధ్యక్షులు కొమ్ము స్వామి, బీఎస్పీ మండల అధ్యక్షులు నారిమల్ల శ్రీకాంత్‌లు అన్నారు. సోమవారం వంగూరు మండల కేంద్రంలో బీసీ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన మహాత్మా జ్యోతిరావుపూలే వర్ధంతి వేడుక సందర్భంగా వంగూరు మండల కేంద్రంలోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ఎంతో కృషి చేసిన మహానీయులని ఆమె కొనియాడారు. మహానీయుల ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. అదే విధంగా గ్రామ పంచాయతీ కార్యాలయంలో జ్యోతిరావుపూలే వర్ధంతి వేడుకలను నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు రమేష్, సైదులు, మహేష్, వెంకటేష్, సైదులు, మురళి, నామని తిరుపతయ్య, రాఘవేందర్, బాష, జంపుల గణేష్, వెంకటయ్యగౌడ్, సురేష్, శ్రీశైలం, శివ, అభిలాష్ తదితరులు ఉన్నారు.

## మైనార్టీ గురుకుల కళాశాల విద్యార్థుల కృషి అభినందనీయం:కలెక్టర్ యాస్మిన్ భాష

మొదటిపేజీ తరువాయి భాగం..

జిల్లా కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ మైనార్టీ గురుకులాల సెక్రటరీ షఫీ ఉల్లా(ఐ.ఎఫ్.ఎస్) విద్యార్థినిని ప్రోత్సహిస్తూ రూ.30వేల నగదును బహుమతిగా అందించడం జరిగింది. ఈ నగదు మొత్తాన్ని జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా విద్యార్థి కి అందించడం జరిగిందని ఆమె వివరించారు. రాష్ట్ర స్థాయి మైనార్టీ గురుకుల కళాశాలల్లో నిర్వహించిన స్పార్క్ ఫెస్ట్ (లిట్రసీ పోటీ) లో వనపర్తి విద్యార్థులు సాయి కుమార్, (క్విజ్ పోటీ) లో ముస్తఫా (స్పెల్ బీ)లో ప్రథమ బహుమతి పొంది ఒక్కొక్కరు రూ.5వేల నగదు రూపంలో అందుకోవడం జరిగిందని ఆము తెలిపారు. ఈ నగదు మొత్తాన్ని జిల్లా కలెక్టర్ షేక్‌యాస్మిన్ బాష చేతుల మీదుగా అందజేసినట్లు ఆమె సూచించారు. మైనార్టీ కళాశాల పూర్వపు విద్యార్థులు ఇంజనీరింగ్ లో(22)మంది, బీ ఫార్మసీలో(4) మంది, అగ్రికల్చర్ బీఎస్‌సీ లో (1), బయో టెక్నాలజీలో(1), డాక్టర్ ఆఫ్ మెడిసన్ లో(2) సీట్లు సాధించడం జరిగిందని ఆమె తెలిపారు. ఈ సందర్భంగా వివిధ కేటగిరిల్లో సీట్లు సాధించిన, పోటీలలు విజేతలుగా నిలిచిన విద్యార్థులకు ఆమె అభినందనలు తెలిపారు. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థానాన్ని చేరుకోవాలని ఆమె ఆకాంక్షించారు. జిల్లా కలెక్టర్ వెంట జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారిని కాళి క్రాంతి, ఆర్‌ఎల్‌సీ హావిలా రాణి, ప్రిన్సిపల్ ఎన్.జనార్దన్ గౌడ్, ఉపాధ్యక్షులు విద్యార్థుల తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు ఆర్థిక భరోసా కల్పిస్తున్న సీఎం సహాయ నిధి



సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేస్తున్న ఎంపీ పోతుగంటి రాములు

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, నవంబర్ 28, ప్రభాతవార్త:**అనారోగ్య రీత్య మెరుగైన వైద్యం పొందలేని వారికి సీఎం సహాయ నిధి ఆర్థిక భరోసా కల్పిస్తోందని ఎంపీ పోతుగంటి రాములు అన్నారు. నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గంలోని బల్మూర్ మండలానికి చెందిన ఎస్.శిల్పకు మంజూరైన రూ.12వేలు, కొండనాగులకు చెందిన అరిగె బంగారమ్మకు మంజూరైన రూ.24 వేలు, అమ్రాబాద్ మండలం ఇప్పలపల్లి గ్రామానికి చెందిన అల్లు ప్రేమ్‌కుమార్‌రెడ్డికి మంజూరైన రూ.20వేలు, గంగసానిపల్లి గ్రామానికి చెందిన సీహెచ్.రాజుకు మంజూరైన రూ.59వేలు, ఉప్పరపల్లి గ్రామానికి చెందిన ఎస్.రాధకు మంజూరైన రూ.32వేలు, ఉప్పునుంతల మండలం ఎం.వెంకటయ్యగౌడ్‌కు మంజూరైన రూ.27వేలు, వంగూరు మండలం తిమ్మాయిపల్లి గ్రామానికి చెందిన కే.శివకు మంజూరైన రూ.55,500లు, ఈ.రాజ్యలక్ష్మికి మంజూరైన రూ.60వేల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎంపీ పోతుగంటి రాములు క్యాంప్ ఆఫీస్‌లో అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆపదలో ఉన్న పేద కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ అపన్నహస్తంలా నిలిచిందన్నారు. వైద్యం పొంది ఆర్థిక ఇబ్బందులు కలుగకుండా పేద వారికి సీఎం సహాయ నిధి ఎంతో పారదర్శకంగా టీఆర్‌ఎస్ ప్రభుత్వం అందిస్తోందన్నారు. కార్యక్రమంలో కల్వకుర్తి జెడ్పీటీసీ పోతుగంటి భరత్‌ప్రసాద్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## డా.బిఆర్ అంబేద్కర్ 133వ వర్ధంతి

**గండీడ్, నవంబరు 28 ప్రభాతవార్త :** మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం దగ్గర 133వ వర్ధంతి నిర్వహించారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి గండీడ్ మండల అంబేద్కర్ సంఘం అధ్యక్షులు గుముడాల చెన్నయ్య మాట్లాడుతూ ఈ సమాజంలో మహాత్మా జ్యోతిరావుపూలె అంటరానితనం, కులవ్యవస్థ నిర్మూలనతో పాటు మహిళోద్ధరణకు కృషి చేశాడు. 1873 సెప్టెంబర్ 24న పూలె తన అనుచరులతో కలిసి, దిగువ కులాల ప్రజలకు సమాన హక్కులను పొందటానికి సత్యశోధక్ సమాజ్‌ను ఏర్పాటు చేశాడు. అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం పనిచేసిన ఆ మహానుభావుడు ఈ సత్యశోధక్ సమాజన సంఘంలో అన్ని మతాలు, కులాల ప్రజలు కూడా చేరవచని అన్నారు. మహాత్మాజ్యోతిరావు పూలే, అతని భార్య సావిత్రిభాయి పూలే భారత దేశంలో మహిళా విద్యకు మార్గదర్శకులు, అతను మహిళలకు తక్కువకుల ప్రజలకు విద్యను అందించే ప్రయత్నాలకు ప్రసిద్ధి చెందారన్నారు. కార్యక్రమంలో అంబేద్కర్ అవార్డు గ్రహీత జంగళ్ల వెంకటయ్య, అధ్యక్షులు పసుల శ్రీను, సి. చెన్నయ్య, వెన్నచెడ్ కామి వెంకట్‌రాములు, చిన్నకృష్ణ, జంజీర్, బాలరాజ్, లక్కగాళ్ల గోవిందు, రాములు, వెంకటయ్య, శ్రీధర్, శంకర్, శ్రీను, భగవంతుగౌడ్, చెక్క నర్సింలు, చంద్రయ్య, మల్కయ్య తదితరులు పాల్గొన్నారు.



డా.బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి వేడుకలు నిర్వహిస్తున్న దృశ్యం

## ఆదివాసీలకు రగ్గుల పంపిణీ

**లింగాల, నవంబరు 28 ప్రభాతవార్త :** ఆదివాసీల సంక్షేమం కోసం ఆధార్ సొసైటీ ఆధ్వర్యంలో రగ్గులను పంపిణీ చేసినట్లు సర్పంచ్ శేషయ్య అన్నారు. సోమవారం మండల పరిధిలోని క్యాంపు రాయవరం గ్రామంలో గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాల విద్యార్థులకు రగ్గులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ శేషయ్య మాట్లాడుతూ ఆదివాసీల సంక్షేమం కోసం స్వచ్ఛందంగా పనిచేస్తున్న ఆధార్ సొసైటీ నిర్వాహకులు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గొంది వెంకటరమణ, కీ॥శే॥ కోదుమూరి శైలజ జ్ఞాపకార్థంగా 200ల మంది విద్యార్థులకు రగ్గులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో చెంచు పెద్దలు సన్నయ్య, మహేష్, ముత్యాలు, గ్రామ పెద్దలు బురాన్, సలేశ్వరం, పౌరహక్కుల సంఘం నేతలు వెంకటేష్, లక్ష్మినారాయణ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



క్యాంపు రాయవరం గ్రామంలో పాఠశాల విద్యార్థులకు రగ్గులను పంపిణీ చేస్తున్న సర్పంచ్, ఆధార్ సొసైటీ నిర్వాహకులు

## ఫిర్యాదుల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి:జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

మొదటి పేజీ తరువాయి భాగం...

దరఖాస్తు స్వీకరించాలని పేర్కొన్నారు. ఆర్జీలను పరిశీలించి పరిష్కారానికి వెంటనే చర్యలు తీసుకోవాలని మండలాల ప్రత్యేక అధికారులకు కలెక్టర్ సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అదనపు మయాంక్ మిత్తల్, ఏఓ నర్సింగ్‌రావు, జిల్లా వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించాలి: జిల్లా ఎస్పీ అపూర్వరావు

మొదటిపేజీ తరువాయి భాగం...

స్వయంగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలోని వివిధ ప్రాంతా నుండి వచ్చిన ఫిర్యాదుదారుల దరఖాస్తులను ఆమె స్వీకరించారు. 6 భూఫిర్యాదులు, 1భార్యభర్తల ఫిర్యాదులు, 1పరసస్పర గొడవలు ఫిర్యాదులను ఆమె స్వీకరించారు. స్వీకరించిన ప్రతి దరఖాస్తును పరిశీలించి సత్వరమే పరిష్కరించాలని ఎస్పీ ఆదేశించారు.

## నూతన జ్యువెలరీ షాప్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే



ఎర్రవల్లి చౌరస్తాలో నూతన జ్యువెలరీ షాప్‌ను ప్రారంభిస్తున్న అలంపూర్ ఎమ్మెల్యే అబ్రహాం

**ఇటిక్యాల, నవంబరు 28 ప్రభాతవార్త :** అన్ని వర్గాల వారికి ధరలు అందుబాటులో ఉండి ప్రజలు బంగారం కొనుగోలు చేసేలా స్వచ్ఛమైన బంగారం కొనుగోలుదారులకు అందుబాటులో ఉంచాలని అలంపూర్ ఎమ్మెల్యే అబ్రహాం అన్నారు. సోమవారం మండల పరిధిలోని ఎర్రబెల్లి చౌరస్తాలో చిన్నపోతులపాడు గ్రామానికి చెందిన రామానాయుడు, డిఆర్ బ్రదర్స్, గట్టు నాగరాజు నూతన జ్యువెలరీ షాప్‌ను అలంపూర్ ఎమ్మెల్యే అబ్రహాం హాజరై ప్రారంభించారు. కార్యక్రమంలో పలువురు టిఆర్‌ఎస్ నాయకులు తదితరులు హాజరయ్యారు.

## సీఎం కెసిర్ పర్యటనలో అన్ని ఏర్పాట్లు చేయాలి..

మొదటి పేజీ తరువాయి భాగం..



ఏర్పాట్లను పరిశీలిస్తున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్

శంకుస్థాపన, కెసిఆర్ ఎకోపార్కులో బర్డు, ఎన్‌క్లోజర్ ప్రారంభం తదితర కార్యక్రమాలకు ఆయా శాఖల అధికారులు, ఇతర అధికారుల సమన్వయంతో ముందుగానే అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని చెప్పారు. ఏర్పాట్లలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావు, జిల్లా ఎస్పీ ఆర్. వెంకటేశ్వర్లు, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్, అడిషనల్ ఎస్పీ రాములు, మున్సిపల్ కమిషనర్ ప్రదీప్‌కుమార్, ఇంజనీర్ సుబ్రహ్మణ్యం, వివిధ శాఖల జిల్లా అధికారులు, జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు రాజేశ్వర్‌గౌడ్, రైతుబంధు జిల్లా కోఆర్డినేటర్ గోపాల్ యాదవ్, డిసిసిబి అధ్యక్షులు నిజాంపాషా తదితరులు మంత్రి వెంట ఉన్నారు.

## ఘనంగా మల్దకల్ శ్రీతిమ్మప్పస్వామి బ్రహ్మోత్సవాలు ప్రారంభం



బ్రహ్మోత్సవాలు ప్రారంభిస్తున్న స్వామీజీ

**మల్దకల్, నవంబరు 28 ప్రభాతవార్త:** జోగులాంబ గద్వాల జిల్లాలో ప్రసిద్ధ పుణ్య క్షేత్రమైన గిరిశచల క్షేత్రం శ్రీ స్వయం భూలక్ష్మి వెంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు సోమవారం ఉదయం ఘనంగా ప్రారంభమయ్యాయి. తంబిహళ్లి పీఠాధిపతులు శ్రీవిద్యా సింధు మాధవ తీర్థుల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఎంపిపి రాజారెడ్డి, సింగిల్‌విండో ఛైర్మన్ తిమ్మారెడ్డి, సర్పంచ్ యాకోబులు హాజరు కాగా దేవాలయంలో పూజలు నిర్వహించి అఖండ జ్యోతిని వెలిగించి బ్రహ్మోత్సవాలు ప్రారంభించారు. ఈ సందర్భంగా స్వామీజీ మాట్లాడుతూ కలియుగ వైకుంఠంగా భక్తులు కోరికలు తీర్చే మల్దకల్ శ్రీ తిమ్మప్ప స్వామి క్షేత్రం అభివృద్ధి చెందుతున్నదని అన్నారు. స్వామివారి బ్రహ్మోత్సవాలు వైభవంగా జరగాలని తెలిపారు. సకాలంలో వర్షాలు కురిసి పంటలు సమృద్ధిగా పండి ప్రజలు సుభిక్షంగా ఉండాలని స్వామీజీ ఆకాంక్షించారు. ఈ సందర్భంగా స్వామీజీ భక్తులను ఆశీర్వదించారు. అనంతరం బ్రహ్మోత్సవాలకు అవసరమయ్యే కుండలు తీసుకువచ్చేందుకు మేళ తాళాలతో కుమ్మరి వీధికి వెళ్లి వచ్చారు. కార్యక్రమంలో దేవాలయ ఛైర్మన్ ప్రహ్లాదరావు, ఈఓ సత్యచంద్రారెడ్డి, సీతారామరెడ్డి, మధు సూదన్‌రెడ్డి, బాబురావు, చంద్రశేఖర్‌రావు, పద్మారెడ్డి, తూము కృష్ణారెడ్డి, వెంకటన్న, బాదామి శ్రీనివాసులు, మద్దెలబండ నాగరాజు, మనసాని నాగరాజు, ఎంపిటిసి నరసింహులు, అజయ్, నరెందర్ నాయకి, మధు, ఉపరి నారాయణ, పరుష అమృత్‌కుమార్, వాల్మీకి పూజారులు తదితరులు పాల్గొన్నారు.

## ఫీజు రియంబర్స్‌మెంట్ విడుదల చేయాలి

**వనపర్తి టౌన్, నవంబర్ 28 ప్రభాతవార్త:** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఎబీవీపీ) వనపర్తిశాఖ ఆధ్వర్యంలో సోమవారం భిక్షాటన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా కన్వీనర్ జగదీశ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న రూ.3800 కోట్ల స్కాలర్ షిప్స్, ఫీజు రియంబర్స్‌మెంట్స్ విడుదల చేయ కుండా నిర్లక్ష్యం వహిస్తూ పేద, మధ్యతరగతి విద్యార్థుల జీవితాలతో ఈ రాష్ట్ర ప్రభుత్వం చెలగాటమాడుతూ విద్యార్థుల జీవితాలను నాశనం చేస్తుందని అన్నారుజ ఇప్పటికైనా, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కళ్లు తెరుచుకొని పెండింగ లో ఉన్న స్కాలర్‌షిప్‌లను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అవసరమైతే ప్రగతిభవన్ ముట్టడి చేయడానికైనా వెనకకు పోమ్మని ఈ సందర్భంగా ఆయన హెచ్చరించారు. ఈకార్యక్రమంలో నగర కార్యదర్శి బాలకృష్ణ, కేదరనాథ్, భవిత, వంశీ, గణేష్, హరీష్, కొమ్మరవెల్లి పాల్గొన్నారు.




భిక్షాటన చేస్తున్న ఎబివిపి కార్యకర్తలు

## డిసెంబర్ 4వ తేదీన జరగబోయే ముఖ్యమంత్రి సభను విజయవంతం చేద్దాం



**వనపర్తి టౌన్, నవంబర్28 ప్రభాతవార్త:** డిసెంబర్ 4వ తేదీన మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో జరగబోయే ముఖ్యమంత్రి కేసీఆర్ బహిరంగ సభకు వనపర్తి పట్టణంలోని కార్యకర్తలు, మహిళా కార్యకర్తలు, రైతులు, యువకులు భారీ సంఖ్యలో హాజరుకావాలని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి ఆదేశానుసారం టీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు పలుస రమేష్‌గౌడ్ కోరారు. ముఖ్యమంత్రి కేసీఆర్ సభను విజయవంతం చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మెన్ గట్టు యాదవ్, వైస్ ఛైర్మెన్ వాకిటి శ్రీధర్, మార్కెట్ డైరెక్టర్ విజయ్‌కుమార్, ప్రదాన కార్యదర్శి పరంజ్యోతి, యూత్ ప్రెసిడెంట్ గిరి, మైనార్టి అధ్యక్షులు జోయేబ్, రైతు అధ్యక్షులు ప్యాట తిరుపతయ్య, సోషల్ మీడియా అధ్యక్షులు మాధవ రావుపల్లి సునీల్, వాల్మీకి ప్రమీల, బీసీ అధ్యక్షులు పుష్పక్ యాదవ్ కౌన్సిలర్లు పాల్గొన్నారు.

## కాశీంనగర్ నుండి రేమొద్దుల వెళ్లే రోడ్డును కంప చెట్లను తొలగించండి

◆అఖిలక్ష ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు సతీష్ యాదవ్



కాశీంనగర్ నుండి రేమొద్దుల వెళ్లే రహదారిని పరిశీలిస్తున్న అఖిలపక్ష ఐక్యవేదిక నాయకులు

**వనపర్తి టౌన్, నవంబర్ 28 ప్రభాతవార్త:** వనపర్తి జిల్లా కేంద్రం నుండి కాశీంనగర్ టు రేమొద్దులకు వెళ్లే రోడ్డులో ఉన్న కంప చెట్లను తొలగించి ప్రయాణికులు ప్రమాదాల బారిన పడకుండా కాపాడాలని అచల పక్ష ఐక్య వేదిక నాయకులు డిమాండ్ చేశారు. ఈ దారి వెంట దాదాపు 8 గ్రామాల ప్రజలు రాకపోకలు కొనసాగిస్తారని రోడ్డుకు ఇరువైపులా చెట్లు పెరగడంతో రహదారి కేవలం 10 ఫీట్లకు కుదించుకుపోయిందని ఈ సమస్యపై గతంలో అక్కడి ప్రజా ప్రతినిధులు పలుమార్లు కమిషనర్ ను, జిల్లా కలెక్టర్ ను కలవడం జరిగిందని అయినా కూడా ఇంతవరకు ఆ సమస్య తీరలేదని బైపాస్ రోడ్డు చేసి వారికి మంచి చేసిన మంత్రి నిరంజన్ రెడ్డి ఆ రోడ్డును కూడా వెడల్పు చేసి కాశీంనగర్ రోడ్డు సుందరీకరణ చేయవలసిందిగా అచపోక్ష ఐక్యవేదిక, కాశీంనగర్ ప్రజలుకోరుతున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు జానంపేట రాములు, పాన్‌గల్ మండల అధ్యక్షులు పొట్టినేని గోపాలకృష్ణ నాయుడు, వెంకటేష్, రమేష్, కుంకి రమేష్, కాశీంనగర్ ప్రజలు పాల్గొన్నారు.

# నూతన విద్యా విధానం రద్దుకై ఉద్యమిద్దాం

◆ ఎస్ఎఫ్ఐ వనపర్తి జిల్లా కార్యదర్శి ఎం.ఆది




సమావేశంలో మాట్లాడుతున్న ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎం.ఆది

**అమరచింత, నవంబర్ 28 ప్రభాతవార్త:** ఆత్మకూరు మండల కేంద్రంలో భారత విద్యార్థి ఫెడరేషన్ ఆధ్వర్యంలో ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో నూతన విద్యావిధానం అంశం పై సెమినార్ నిర్వహించడం జరిగింది. ఈ సెమినార్ అధ్యక్షతన ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి కె.రాఘవ నిర్వహించడం జరిగింది. సెమినార్ కి ముఖ్య అతిథులు ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం కేంద్ర పాలకుల విద్యను అంగడి సరుకుగా మార్చుతున్నారు అని అన్నారు. అణగారిన పేద వర్గాల విద్యార్థులకు విద్యను దూరం చేస్తున్నారని అన్నారు. సిలబస్ మార్పులు చేసి మతత్వ విధానాలు మూఢనమ్మకాలు పెంచేలా మార్పులు చేస్తున్నారని ఆయన విమర్శించారు. విదేశీ యూనివర్సిటీలను, కార్పోరేట్, ప్రైవేట్ సంస్థలను విద్యారంగంలోకి ఆహ్వానిస్తున్నారని మండిపడ్డారు. విద్యారంగంలోకి కార్పోరేటీకరణ, కేంద్రీకరణ, వ్యాపారికరణకు వ్యతిరేకంగా పోరాటాలు చేయాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వం నూతన విద్యా సంస్కరణల పేరుతో విద్యారంగంలోకి తీసుకువస్తున్నా విద్య వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా నూతన విద్యా విధానం 2020 మార్పు చేస్తూ చేసిన విద్యారంగంలో రాజ్యాగం విలువలను దెబ్బతీసే విధంగా ఉందని అన్నారు. ఉన్నత విద్యను పూర్తిగా బాడా కార్పోరేట్ శక్తులకు ఊడిగం చేసి విధంగా ఉందని ఎద్దేవ చేశారు. పేద విద్యార్థులకు విద్యను దూరం చేసే విధంగా ఉన్న ఈ పాలసీ ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. అంతకుముందు జ్యోతిరావు పూలే 132వ వర్ధంతి సందర్భంగా యన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల నాయకులు అక్బర్, భాను, ప్రణయ్, రోహిత్, అరవింద్, మస్తాన్, శివ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు మల్దకల్‌లో కవులకు సన్మానం

**మల్దకల్, నవంబరు 28 ప్రభాతవార్త:** మల్దకల్ శ్రీ స్వయంభూ లక్ష్మి వెంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా మల్దకల్ శ్రీ తిమ్మప్పస్వామి దేవాలయ ఆవరణలో మంగళవారం ఉదయం 10 గం.లకు కవులను సన్మానించనున్నట్లు దేవాలయ ఛైర్మన్ ప్రహ్లాదరావు, కార్యనిర్వహణాధికారి సత్యచంద్రారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా శ్రీ తిమ్మప్పస్వామిపై మల్దకల్ గ్రామానికి చెందిన వారణాసి నాగేశ్వరరావు రచించిన పుస్తకాన్ని ఆవిష్కరించనున్నట్లు వారు తెలిపారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జోగులాంబ గద్వాల జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ జంబురామన్‌గౌడ్ హాజరవుతారని వారు తెలిపారు. కార్యక్రమానికి భక్తులు, ప్రజలు హాజరు కావాలని వారు కోరారు.

## పిల్లల చదువులపై తల్లిదండ్రులు శ్రద్ధ తీసుకోవాలి



విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడుతున్న శంకర్‌గౌడ్

**పెద్దమందడి, నవంబర్28 ప్రభాతవార్త:** విద్యార్థుల చదువుల పట్ల వారి తల్లిదండ్రులు శ్రద్ధ తీసుకొని క్రమం తప్పకుండా పాఠశాలకు పంపించే విధంగా చర్యలు తీసుకోవాలని మనిగిల్ల జిల్లా పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు శంకర్ గౌడ్ విద్యార్థుల తల్లిదండ్రులను కోరారు. సోమవారం ఉదయం పాఠశాల సరిగా హాజరుకాని విద్యార్థుల ఇళ్ల దగ్గరికి వెళ్లి వారి తతల్లిదండ్రులను కలిసారు. ప్రతి రోజు విద్యార్థులు పాఠశాలకు హాజరుకాకపోవడంతో చదువులో పూర్తిగా వెనకపడి పోతారని అందువల్ల తల్లిదండ్రుల లక్ష్యం నెరవేరదని ఆయన సూచించారు.

## సాగునీటి రాకతో పెరిగిన పంట ఉత్పత్తి

- సీఎం కేసీఆర్ సభకు జనసమీకరణ చేయాలి
- రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి



టీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి నిరంజన్ రెడ్డి

**ఖిల్లాఘణపురం, నవంబర్ 28 ప్రభాతవార్త:** మండల పరిధిలోని మామిడిమాడ రైతు వేదిక భవనంలో సోమవారం టీఆర్ఎస్ ముఖ్య కార్తల సమావేశానికి రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. సాగునీటి రాకతో పంట ఉత్పత్తి పెరిగిందని రైతులు ధాన్య పురాశులను చూసి మురిసిపోతున్నారని అన్నారు. రైతు సంక్షేమం కోసం సీఎం కేసీఆర్ నిరంతర కృషి చేస్తున్నారని అన్నారు. తెలంగాణ లో రైతు ఆర్థిక అభివృద్ధి సాధించడానికి సీఎం కేసీఆర్ శ్రమ ఎంతో ఉందని అన్నారు. డిసెంబర్ 4వ తేదీన మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయాన్ని ప్రారంభించడానికి సీఎం కేసీఆర్ రానున్న సందర్భంగా మండల పరిధిలోని గ్రామాల నుండి భారీగా జన సమీకరణ చేయాలని అన్నారు. సీఎం కేసీఆర్ కు కృతజ్ఞతా పూర్వకంగా రైతులు ట్రాక్టర్లపై తరలి రావాలని గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలని అన్నారు. మండల పరిధి నుండి సుమారు 5వేల మంది రైతులు పాల్గొనేలా ప్రత్యే చర్యలు చేపట్టాలని అన్నారు. అంతకుముందు గ్రామ ఉపసర్పంచ్ ఇంట్లో శుభకార్యానికి హాజరై అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కృష్ణా నాయక్, పీఏసీఎస్ ఛైర్మెన్ మురళీధర్ రెడ్డి, మండల తెరాస అధ్యక్షులు నాళ్ల కృష్ణయ్య, మండల రైతు బంధు సమితి అధ్యక్షులు వెంకటేశ్వరారావు, సర్పంచ్ మోహన్ జీ, పీఏసీఎస్ వైస్ ఛైర్మెన్ క్యామరాజు, సర్పంచ్ లు వెంకటరమణ, పీనానాయక్, నిర్మల సుదర్శనాచారి, రాజు నాయక్, సీనియర్ టీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బ్రహ్మగిరి దేవాలయాన్ని సందర్శించిన పీఠాధిపతి



బ్రహ్మగిరి దేవాలయాన్ని సందర్శించిన పీఠాధిపతి

**వెల్దండ, నవంబర్ 28, ప్రభాతవార్త:** వెల్దండ మండల కేంద్రంలోని బ్రహ్మగిరి దేవాలయాన్ని శ్రీమత్ నందికొండ కాళహస్తయచార్య మహాసంస్థాన్ గాయత్రి పీఠాధిపతి డా॥ శ్రీకాంతేంద్రస్వామి సోమవారం సందర్శించి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ పరిసరాలను పరిశీలించి వీరబ్రహ్మేంద్రస్వామి కాలజ్ఞానం, ఉపనిషత్తులను బోధించారు. కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు అన్నదానం కృష్ణయ్య, సభ్యులు మిర్యాల పద్మమ్మ రాజయ్య, రమేష్‌చారి, అంజయ్యచారి, పాండు రంగాచారి, జంగాచారితో పాటు తదితరులు ఉన్నారు.

## విద్యార్థుల కుటుంబాలకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు మంజూరు చేయాలి




అదనపు కలెక్టర్‌కి వినతిపత్రం అందజేస్తున్న గంధం సుమన్ మాదిగ

**వనపర్తి ప్రతినిధి, నవంబర్ 28 ప్రభాతవార్త:** విద్యార్థి కుటుంబానికి డబుల్ బెడ్ రూమ్ మంజూరు చేయాలని గంధం సుమన్ మాదిగ తెలంగాణ దళిత రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు వనపర్తి జిల్లా అదనపు కలెక్టర్ కి వినతిపత్రం అందజేశారు. గత 9నెలల క్రితం వనపర్తి జిల్లా కేంద్రంలోని నిరుపేద కుటుంబాలకు చెందిన ముగ్గురు విద్యార్థులు ఈదుల చెరువులో ఈతకు వెళ్లి చనిపోయారు ఆ యొక్క కుటుంబానికి నేటి వరకు ఎలాంటి ఆర్థిక సాయం అందజేయలేదని రాష్ట్రం ప్రభుత్వం వెంటనే ఆ విద్యార్థుల కుటుంబాలకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను మంజూరు చేయాలని, ఒక్కొక్కరికి ప్రభుత్వ ఉద్యోగాలు నష్ట పరిహారం ముగ్గురు విద్యార్థులు చనిపోయిన కుటుంబానికి అన్ని విధాల ఆదుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ ను ఈ సందర్భంగా వారు కోరారు.

## కష్టపడి చదివితే ఉన్నత స్థాయికి చేరుకోవచ్చు

● మన పిల్లలు గొప్ప శాస్త్రవేత్తలుగా ఎదగాలి : రాష్ట్ర పర్యాటక, ఆబ్కారి శాఖమంత్రి శ్రీనివాస్‌గౌడ్



విద్యార్థిని అభినందిస్తున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్

**గండీడ్, నవంబరు 28 ప్రభాతవార్త:** మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని ఫాతిమా హైస్కూల్‌లో జిల్లా సైన్స్ ఫెయిర్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కొమిరెడ్డిపల్లి జిల్లా పరిషత్ హైస్కూల్ విద్యార్థులు చేసిన సోలార్ నుంచి కరెంటు తయారు చేయడం పరిశీలించిన మంత్రి శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ ఉపాధ్యాయులు నిత్యం క్లాస్‌రూంలో పాటలతోపాటు విద్యార్థులలో సృజనాత్మకతలను పెంచేలా పరిశోధనలు, నూతన ఆవిష్కరణ నైపుణ్యంగా విద్యార్థులను ప్రోత్సహించాలని అప్పుడే మన పిల్లలు గొప్ప శాస్త్రవేత్తలుగా ఎదుగుతారని రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి డా.వి. శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. కార్యక్రమంలో ఎంపి మన్నె శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ స్వర్ణసుధాకర్‌రెడ్డి, గండీడ్‌మండల జడ్పీటిసి శ్రీనివాస్‌రెడ్డి, ఎంఈఓ వెంకటయ్య, టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బిక్షపతి, కొమ్మిరెడ్డిపల్లి హైస్కూల్ హెచ్ఎం గోపాల్‌నాయక్, 9వ తరగతి విద్యార్థులు శివకుమార్, కార్తీక్ ఇతరులు పాల్గొన్నారు.

## ఘనంగా గ్యార్మీ షరీఫ్ వేడుకలు



దర్గాలో ప్రత్యేక ఫాతిహా కార్యక్రమంలో యెన్నం భూపతిరెడ్డి

**వెల్దండ, నవంబర్ 28, ప్రభాతవార్త:** వెల్దండ మండల కేంద్రంలో గ్యార్మీ షరీఫ్ పండుగ వేడుకలను గ్రామ ముస్లిం సోదరులు ఘనంగా నిర్వహించారు. గ్యార్మీ పండుగ వేడుక కార్యక్రమానికి టీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు, వెల్దండ గ్రామ సర్పంచ్ యెన్నం భూపతిరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మహబూబ్ సుభాని దర్గా వద్ద నిర్వహించిన ప్రత్యేక ఫాతిహా కార్యక్రమంలో పాల్గొని దర్గాపై చాదర్ ఎక్కించారు. ఈ సందర్భంగా యెన్నం భూపతిరెడ్డి మాట్లాడుతూ కులమతాలకతీతంగా ప్రతి ఒక్కరు పండుగలు నిర్వహించుకోవాలన్నారు. అనంతరం భక్తులకు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని యెన్నం భూపతిరెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ నాయకులు సంజీవ్‌కుమార్, బీజేపీ పార్టీ మండల అధ్యక్షులు విజయేందర్‌రెడ్డి, కృష్ణారెడ్డి, ఎండీ.అలీమ్, ఇమామ్ సుల్తాన్, మజీద్ కమిటీ అధ్యక్షులు సాధిక్, గ్రామ మైనార్టీ సోదరులు యండి.యాఖుబ్, రెహెమాన్, రసీద్, కలీం, అఫ్జల్, షకీల్, అల్లాజీ, వలియోద్ధిన్ తదితరుల ఉన్నారు.

## ఉమ్మడి జిల్లా ఉత్తమ కవి, రచయిత అవార్డు అందుకున్న తెలుగు తిరుమలేష్



**అమరచింత, నవంబర్ 28 ప్రభాతవార్త:** కురరుమూర్తి స్వామి జాతర చివరి రోజున శ్రీశ్రీ కురుమూర్తి దేవస్థానం పాలకమండలి ఆధ్వర్యంలో ఉమ్మడి పాలమూరు జిల్లాలో సాహితీ సేవలో ఉత్తమ రచయితలకు ఉమ్మడి జిల్లా ఉత్తమ కవి, రచయిత అవార్డు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా అమరచింతకు చెందిన సాహితీ సేవకులు, ఇండియన్ రెడ్‌క్రాస్ జిల్లా కార్యదర్శి, ప్రముఖ రచయిత తెలుగు తిరుమలేష్ ని ఈ అవార్డుకు ఎంపిక చేసి నేడు కురుమూర్తి స్వామి దేవస్థానం కమిటీ పాలకమండలి దేవస్థానం కమిటీ ఛైర్మెన్ ఎస్.ప్రతాప్‌రెడ్డి, దేవాలయ కార్యనిర్వహణ అధికారి జె.శ్యాంసుదర చారి, సాహిత్య సాంస్కృతిక సలహాదారు బెల్లం సాయిలు వారి చేతుల మీదుగా తెలుగు తిరుమలేష్ ఉమ్మడి జిల్లా కవి, రచయిత అవార్డును అందించి, ఆత్మీయ సన్మానం చేస్తూ అభినందలు తెలిపారు. ఈ సందర్భంగా రెడ్ క్రాస్ జిల్లా కార్యదర్శి ప్రముఖ రచయిత తెలుగు తిరుమలేష్ మాట్లాడుతూ ఈ అపూర్వ అవార్డుకు నన్ను ఎంపిక చేయడం, మా ఇంటి ఇలవేల్పు దేవుని సన్నిధిలో అందుకోవడం నాకుచాలా సంతోషాన్నిమరువలేని జ్ఞాపకాన్ని, ఆనందాన్ని కలిగించిందని అన్నారు. ఈ అవార్డును అందించిన దేవాలయ కమిటీ ఛైర్మెన్, శ్రీశ్రీ కుమూర్తి దేవస్థానం పాలకమండలి కమిటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

## రాష్ట్రస్థాయి పోటీల్లో పతకాలు సాధించిన కరాటే విద్యార్థులు



కరాటేలో పతకాలు సాధించిన విద్యార్థినీ,విద్యార్థులు

**మక్తల్, నవంబరు 28 ప్రభాతవార్త:** కరాటే డ్రాగ్ షోటోఖాన్ కరాటే డు ఇండియా వారి విద్యార్థుల ప్రతిభ, బ్రూస్‌లీ జయంతి సందర్భంగా ఈనెల 27న కొందుర్గు మండలంలో 38వ రాష్ట్రస్థాయి కరాటే పోటీలు నిర్వహించారు. ఇందులో మక్తల్ ప్రాంతానికి చెందిన విద్యార్థులు ప్రతిభ కనబర్చి బంగారు, వెండి, కాంస్య పతకాలు సాధించారు. అన్వర్, కీర్తి, అక్షర, సాయి ప్రియలు బంగారు పతకాలు సాధించారు. కె.మనోజ్‌కుమార్‌రెడ్డి వెండి పతకం సాధించారు. చేతన్‌కుమార్ కాంస్య పతకం సాధించాడు. కటాస్ విభాగంలో గ్రాండ్ ఛాంపియన్ సాయిప్రియ, సాయిఅక్షర, కుమిటి విభాగంలో కీర్తి రన్నర్‌గా నిలిచారు. కార్యక్రమంలో క్లస్టర్ ఆఫీసర్ అనిల్‌కుమార్‌గౌడ్ మాట్లాడుతూ కరాటే మానవాళికి ఎంతో దోహదపడుతుందని చెప్పారు. కరాటే వలనమానసిక ఉల్లాసం, చదువులో జ్ఞాపకశక్తి పెరుగుతుంది. అందు వల్ల ప్రతి ఒక్కరు కరాటే శిక్షణ తీసుకోవడం చాలా మంచిదని అన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ కరాటే వ్యవస్థాపకులు సలాంబిన్ ఉమర్‌ను వారు అభినందించారు. ఈ కార్యక్రమంలో రేడియట్ పాఠశాల ప్రిన్సిపల్ బాలు, చీఫ్ ఎగ్జామినర్‌అమ్రేష్, సీనియర్ మాస్టర్స్ అంజన్‌ప్రసాద్, విజయ్ కృష్ణ, టోర్నమెంట్ ఇంఛార్జి సలీం, పీఈటీ పరంజ్యోతి, విద్యార్థినీ, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## కరాటేలో మోడల్ విద్యార్థుల ప్రతిభ

**వెల్దండ, నవంబర్28, ప్రభాతవార్త:** మాడల్ పాఠశాల విద్యార్థులు హైదరాబాద్‌లో నిర్వహించిన స్టేట్ లెవల్ కరాటే చాంపియన్‌షిప్‌లో పాల్గొని 8 మంది విద్యార్థులు గోల్డ్‌మెడల్, 10 మంది సిల్వర్ ్స, ఓవరాల్ చాంపియన్ షిప్‌లో 2వ స్థానంలో వంశీకృష్ణ నిలిచారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ పుష్పలత విద్యార్థులను అభినందించారు. రానున్న రాజుల్లో విద్యార్థులు ఉత్తమ ప్రతిభనుచాటి జాతీయ, అంతర్జాతీయ స్థాయిల్లో రాణించాలన్నారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ రాధకృష్ణ, పీఈటీ మాస్టర్ చందు తదితరులు ఉన్నారు.



## 5న జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం

**వనపర్తి టౌన్, నవంబర్28 ప్రభాతవార్త:** డిసెంబర్ 5వ తేదీన ఉదయం 10 గంటలకు వనపర్తిలోని జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో జిల్లా ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించనున్నట్లు జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి వెంకట్ రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లా అధికారులు, జిల్లా పరిషత్ సభ్యులు సకాలంలో సమావేశానికి హాజరుకావాలని ఆయన కోరారు.

## బాధితులకు చేయూత..



బాధితులకు తాట్‌పాల్ కవర్లు అందజేస్తున్న తహసీల్దార్ చాంద్‌పాషా

**అమరచింత, నవంబర్ 28 ప్రభాతవార్త:** అమరచింత మండల తహసిల్దార్ కార్యాలయంలో ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ వనపర్తి జిల్లా ఆధ్వర్యంలో గతంలో కురిసిన భారీ వర్షాలకు మట్టి ఇల్లు, పూరి గుడిసెలు కోల్పోయి వారికి తాట్‌పాల్ కవర్ అమరచింత మండల తహసిల్దార్ చాంద్‌పాష చేతుల మీదుగా బాదితులకు అందజేశారు. ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ వనపర్తి జిల్లా సేవలు ప్రశంసనీయమని ప్రతి ఒక్కరు సామాజిక సేవలో భాగస్వాములు కావాలని పేదలకు అండగా నిలవాలని అన్నారు. తదనంతరం ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఎప్పుడు ముదుంటుందని వనపర్తి జిల్లా ఛైర్మెన్ ఖాజాకుతుబుద్దీన్ ఆదేశానుసారం బాదితులకు తాట్‌పాల్ కవర్ అందజేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ గోపాల్, సాకలి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ఇంఛార్జ్ జెడ్పీ చైర్మన్‌కు ఘన సన్మానం


ఇంఛార్జ్ జెడ్పీ చైర్మన్‌ను సన్మానిస్తున్న నాయకులు

**వెల్దండ, నవంబర్28, ప్రభాతవార్త:** ఇన్‌చార్జి జెడ్పీ చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన ఠాకూర్ బాలాజీ సింగ్‌ను టీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పొనుగోటి రవీందర్ పూలమాలలు వేసి శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా రవీందర్ రావు మాట్లాడుతూ ఠాకూర్ బాలాజీసింగ్ నేతృత్వంలో జిల్లా అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తానన్నారు. బాలాజీని సన్మానించిన వారిలో సర్పంచ్ అంజ్యానాయక్, పాత్రికేయుడు, తిర్మనదాస్ నాగరాజుగౌడ్, నాయకులు మల్లేష్, అంజయ్య, కోటి తదితరులు ఉన్నారు.

## కళాబృందం ఆధ్వర్యంలో ప్రజలకు అవగాహన


కళాబృందం ఆధ్వర్యంలో అవగాహన కల్పిస్తున్న పోలీస్ సిబ్బంది

**నారాయణపేట, నవంబరు 28 ప్రభాతవార్త:** మరికల్ టౌన్‌లోని సంత బజార్‌లో పోలీస్ కళాబృందం ఆధ్వ టర్యంలో ప్రజలకు దొంగతనాల పట్ల అప్రమత్తంగా ఉండాలని అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎఎస్సై శ్రీదేవి మాట్లాడుతూ ప్రతివారం జరిగే ఈ సంతలో రద్దీగా ఉండడం వల్ల దొంగతనాలు జరిగే అవకాశం ఎక్కువగా ఉన్నందున కొనుగోలు, విక్రయాలు చేసే సమయంలో జాగ్రత్తగా ఉండాలని ప్రజలకు అవగాహన కల్పించారు. సంతబజార్‌లో రద్దీ ఉండడం వల్ల జేబు దొంగలు, సెల్‌ఫోన్‌ల దొంగతనాలు, ఆడవాళ్ల బంగారు వస్తువులు, పర్సులు తదితర వాటిపై జాగ్రత్తగా ఉండి ఎవరిపైనైనా అనుమానం ఉంటే వెంటనే పోలీసు వారి డయల్ 100కిలేదా సంతలో దగ్గరలో ఉన్న పోలీసు వారికి సమాచారం ఇవ్వాలని కళాబృందం వారు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎఎస్సై శ్రీదేవి, హెచ్‌సి రాంచంద్రయ్య, కానిస్టేబుళ్లు సురెందర్‌గౌడ్, శేఖర్ హోంగార్డు ఆఫీసర్లు లింగన్న, కళ్యాణి పాల్గొన్నారు.

## ఇటిక్యాల ఎస్సై ప్రతిభకు గుర్తింపు

### జిల్లా ఎస్పీ చేతుల మీదుగా ఉత్తమ ప్రశంసా పత్రం అందుకున్న ఎస్సై గోకారి



**ఇటిక్యాల, నవంబరు 28 ప్రభాతవార్త :** పోలీస్ స్టేషన్‌లో పోలీస్ అధికారులు, సిబ్బంది వారి పనితీరు మెరుగుపరిచేందుకు అమలవుతున్న 13 వర్టికల్ విభాగాలలో ప్రతిభ కనబర్చిన పోలీసు అధికారులకు, సిబ్బందికి జిల్లా కేంద్రంలో జిల్లా ఎస్పీ రంజన్ రతన్‌కుమార్ ప్రశంసా పత్రాలు అందజేశారు. పోలీస్ స్టేషన్‌లోఉత్తమ పనితీరుతో ఇటిక్యాల ఎస్సై గోకారి ఎంపికకావడంతో జిల్లా ఎస్పీ రంజన్ రతన్‌కుమార్ చేతులమీదుగా ఎస్సై గోకారి ప్రశంసా పత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా హర్షం వ్యక్తం చేశారు.

## జాతీయ సమాచార హక్కు పరిరక్షణ సమితి ఎస్‌హెచ్‌పీఎస్ వనపర్తి జిల్లా కన్వీనర్ గా వి.లక్ష్మీ నియామకం



**వనపర్తి టౌన్, నవంబర్ 28 ప్రభాతవార్త:** వనపర్తి పట్టణంలో సమాచార హక్కు పరిరక్షణసమితి సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జాతీయ కోఆర్డినేటర్ జి.ఉత్తరయ్య ముది రాజ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యంగా ప్రభుత్వ కార్యాలయాలలో జరిగే అవినీతి అరికట్టడమే మా సంస్థ యొక్క ముఖ్య ఉద్దేశం అని అన్నారు. ప్రభుత్వ పాలనలో పారదర్శకత, ప్రభుత్వ యంత్రాంగంలో ఒక జవాబుదారితనం అనే మంచి ఉద్దేశంతోనే సామాన్యుని వజ్రాయుధం లాంటి ఈ చట్టాన్ని అక్టోబర్ 12వ తేదీ 2005నాడు ప్రజలందరికి అందుబాటులోకి తేవడం జరిగిందని అన్నారు. ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలే కావచ్చు, అభివృద్ధి కార్యక్రమాలు కావచ్చు అవి క్షేత్రసాయిలో అమలై సామాన్యులకు చేరుతున్నాయా లేదా అనే విషయాన్ని సమాచార హక్కు పరిరక్షణ సమితి ఎంతగానో దోహదపడుతుందని తెలిపారు. నూతనంగా ఎన్నుకోబడ్డ వి.లక్ష్మీ మాట్లాడుతూ ఈ సంస్థలో నాకు పని చేసే అవకాశం కల్పించడంతో గర్వకారణంగా ఉందని ఇకమీదట సామాన్యులకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి వారికి న్యాయం జరిగేలా చూస్తానని తెలిపారు. నన్ను జిల్లా కన్వీనర్‌గా జాతీయ చైర్మెన్ డా.బొమ్మరబోయిన కేశవులు ఆమోదించడం, జి.ఉత్తరయ్య ముదిరాజ్, జాతీయ కోఆర్డినేటర్ బండమీది అంజయ్య, రాష్ట్ర కన్వీనర్ కన్నెబోయిన ఉషారాణి, రాష్ట్ర కోఆర్డినేటర్ అపెక్స్ కమిటీ, క్రమశిక్షణ కమిటీ అందరు కూడా ఆమోదం తెలిపారు.

## పంచాయతీరాజ్ ఇంఛార్జి ఈఈని కలిసిన సర్పంచ్‌లు



**ఇటిక్యాల, నవంబరు 28 ప్రభాతవార్త:** గద్వాల జిల్లా పంచాయతీరాజ్ ఈఈగ గతంలో పనిచేసిన సమత బదలీపై వెళ్లగా ఆమె స్థానంలో ఉమ్మడి జిల్లా కేంద్రంలో పంచాయతీరాజ్ ఎస్ఈగా విధులు నిర్వహిస్తున్న శివకుమార్‌ను జోగులాంబ గద్వాల జిల్లా పంచాయతీరాజ్ ఇంఛార్జి ఈఈగా నియమించారు. ఈ సందర్భంగా ఎర్రవల్లి సర్పంచ్ రవి, షాబాద్ గ్రామానికి చెందిన కాంట్రాక్టర్ రవి తదితరులు కలిసి బొకేను అందించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో కార్యాలయ అధికారులు తదితరులు ఉన్నారు.

## గ్రామస్థాయిలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయాలి

### ● యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీనివాస్ రాథోడ్

**లింగాల, నవంబరు 28 ప్రభాతవార్త:** గ్రామస్థాయిలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీనివాస్ రాథోడ్ కోరారు. సోమవారం మండలంలోని కోమటికుంట గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో 81,82 బూత్ కమిటీ అధ్యక్షులుగా ఖాదర్‌పాషా, ఉపాధ్యక్షులు చెన్నయ్య, సుల్తాన్, ప్రధాన కార్యదర్శి రాజేష్, జాయింట్ సెక్రెటరీ లక్ష్మణ్, రాములు, ప్రధాన కార్యదర్శి కిరణ్, శివ, కోశాధికారి అక్బర్, కార్యవర్గ సభ్యులు వెంకటయ్య, సోషల్ మీడియా వంశీలను ఎన్నుకున్నారు. అదేవిధంగా 82వ బూత్ కమిటి అధ్యక్షులు కురుమయ్య, ఉపాధ్యక్షులు ఆంజనేయులు, ఆంజనేయులుగౌడ్, ప్రధాన కార్యదర్శి లింగారెడ్డి, జాయింట్ సెక్రటరీ కాసిం, నజీర్, ప్రధాన కార్యదర్శి బాలకృష్ణ, విష్ణు, కోశాధికారి శ్రీహరి, కార్యవర్గ సభ్యులు రమేష్, సోషల్ మీడియా వంశీ ఎన్నుకున్నారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు గ్రామస్థాయిలో పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# బహుజనుల ఆశయ సాధకుడు జ్యోతిరావుపూలే

### ● ఘనంగా మహాత్మాజ్యోతిరావుపూలే వర్ధంతి వేడుకలు


పూలే వర్ధంతి వేడుకలలో పాల్గొన్న ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు

**శ్రీరంగాపురం, నవంబర్ 28 ప్రభాతవార్త:** మండల కేంద్రంలో మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు నారాయణ జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు కె.నారాయణ మాట్లాడుతూ బహుజనుల బతుకుల్లో వెలుగులు నింపి కులపరమైన వివక్షను అన్యాయాలను రూపుమాపడానికి జ్యోతిరావు పూలే, సావిత్రి బాయి పూలే జీవితాలను దార పోసి నేడు సమాజంలో మగవారితో సమానంగా ఆడవారు రాణిస్తున్నారని అంటే దానికి కారణం మహాత్మ జ్యోతిరావు పూలే నే అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గ్రామ సర్పంచ్ వినిలారాణి, ఎఎస్ఐ రాజశేఖర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో విద్యకు, సమాన హక్కుల కోసం తమ జీవితాలను త్యాగం చేసిన బహుజనులమాతృమూర్తులు మహాత్మ పూలే అని అన్నారు. స్త్రీ, పురుషులతో పోటీ పడుతుందని అంటే దనాకి కారణం జ్యోతి రావు పూలె అని ఆ మహనీయున్ని కొనియాడారు. తదపంతరం బీఎస్పీ ఆధ్వర్యంలో పూలె వర్ధంతి బీఎస్పీ టౌన్ కన్వీనర్ కె.భాస్కర్ ఆధ్వర్యంలో ఘనంగా నివాళి అర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వనపర్తి జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ బహుజన్ రమేష్, వనపర్తి నియోజకవర్గ పార్టీ ప్రధాన కార్యదర్శి, మండల ఎంపీటీసీ గూడెం ఎల్లస్వామి పాల్గొన్నారు. కార్యక్రమంలో తెరాస మండల అధ్యక్షులు ఆర్.వెంకటస్వామి, గ్రామ అధ్యక్షులు మహేష్ గౌడ్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు బి.రాములు యాదవ్, కంబలాపురం ఎంపీటీసీ మేకల ఎల్లస్వామి యాదవ్, బీఎస్పీ పార్టీ సీనియర్ నాయకులు ఆర్పీ బీసన్న, వార్డు మెంబర్ చంద్రశేఖర్, వివిధ పార్టీల నాయకులు ముంత మద్దిలేటి, నాగరాల మద్దిలేటి, ముని, నాగేశ్వర్, బోరవెల్లి శాంతయ్య, జె.ఆశన్న, రామచంద్రయ్య, తదితరులు పాల్గొన్నారుజ

**అమరచింత, నవంబర్28 ప్రభాతవార్త:** అమరచింత మండల కేంద్రంలో సోమవారం కెవిపిఎస్ ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిబా పూలే 132వ వర్ధంతి ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కెవిపిఎస్ ఉపాధ్యక్షులు ఎస్ఇ శ్యాంసుందర్, అజయ్ లు మాట్లాడుతూ గోవిందరావు, చిమనబాయి తల్లిదండ్రులకు జన్మించిన పూలే సమాజంలో జరుగుతున్న మహిళలపై దాడులకు వ్యతిరేకంగా తన భార్యను తానే చదువు నేర్పి అనంతరం మహిళల కొరకు ప్రత్యేకంగా పాఠశాలలు ఏర్పాటు చేసి విద్యను అభ్యసించే విధంగా చొరవ తీసుకున్నారని ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరు ముందుకు తీసుకెళ్లాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రభాకర్ బి.శేఖర్, కేశవులు, కవి, భాగ్యమ్మ, సుజాత, శాంతి, శారదమ్మ, కురుమూర్తి, అరుణమ్మ, సత్యన్న, కాజమ్మ, స్నేహలత, తదితరులు పాల్గొన్నారు.

**మక్తల్, నవంబరు 28 ప్రభాతవార్త:** మహాత్మా జ్యోతిభాపూలే ఒక భారతీయ సామాజిక కార్యకర్త, తత్వవేత్త, కుల వ్యతిరేక సంఘ సంస్కర్త అంబేద్కర్ ఆరాధ్య గురువుగా అంటరానితనం, కులవ్యవస్థ నిర్మూలనతో అణగారిన కుల ప్రజలకు విద్యనందించడంలో ఆయన చేసిన కృషితో దేశ ప్రజల నిజమైన మహాత్మా బిరుదు లించుకున్నారని అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు నర్సింలు అభిప్రాయపడ్డారు. భారతదేశంలో స్త్రీలవిద్యకు మార్గదర్శకులుగా తోడ్పడి భార్యకు చదువు చెప్పి ఆదర్శంగా నిలిచారని సత్య శోధక్ సమాజ్ స్థాపించారన్నారు. అణగారిన వారికోసం కృషి చేసి అన్ని మతాలకు ప్రాధాన్యత కల్పించి విద్యనందించారని అంబేద్కర్ యువజన సంఘం ప్రధాన కార్యదర్శి అనుగొండ విజయ్‌కుమార్ పేర్కొన్నారు. కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు నర్సింలు, ప్రధాన కార్యదర్శి అనుగొండ విజయ్‌కుమార్, ఉపాధ్యక్షులు అచ్చప్ప జుట్ల ఆనంద్, క్రరెమ్ కుర్మయ్య, సహాయ కార్యదర్శులు దినేష్, గణేష్, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

**వెల్దండ, నవంబర్ 28, ప్రభాతవార్త:** సామాజిక విప్లవకారుడు, బహుజన సిద్ధాంత కర్త మహాత్మాజ్యోతి రావుపూలే 132వ వర్ధంతి వేడుకలను పురస్కరించుకొని సోమవారం వెల్దండ మండల కేంద్రంలో హైదరాబాద్-శ్రీశైలం జాతీయ ప్రధాన రహదారిపై మహాత్మాజ్యోతిరావుపూలే చిత్రపటానికి ఉప సర్పంచ్ జంగిలి నిరంజన్, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు ఈదులపల్లి అనిల్‌కుమార్‌లు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బహుజనుల ఆశయాల కోసం నవ భారత నిర్మాణానికి నాంది పలికన సామాజిక దార్శనీకుడు, క్రింద జాతుల కోసం పోరాడిన మహానుభావుడని కొనియాడారు. సామాజిక ప్రజాస్వామ్యం సాధించటమే భారత దేశానికి ముఖ్యమైన మహత్తర సందేశమిచ్చిన మహాత్మా జ్యోతిరావు పూలే తన గురువు అని భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ప్రకటించారన్నారు. 150వ సంవత్సరాల క్రితం స్త్రీ విద్యకు ఆలోచన చేసిన మేధావి పూలే అన్నారు. అంత గొప్పమహనీయులను స్మరించుకొని, వారి ఆశయాలకు అనుగుణంగా నడుచుకోవాలన్నారు. కార్యక్రమంలో సింగిల్‌విండో డైరెక్టర్ శేఖర్ ముదిరాజ్, జంగిలి యాదగిరి, శేఖర్, పిల్లి దేవేందర్, ప్రభాకర్, మల్లేష్, నవీన్, జగన్, వెంకటయ్య, వెంకటేష్ ముదిరాజ్‌తో పాటు తదితరులు ఉన్నారు.





# కుష్టు వ్యాధి నిర్మూలనకు విస్తృత ప్రచారం నిర్వహించాలి

### ● డిసెంబర్ 6వ తేదీ నుండి 22వ తేదీ వరకు జాతీయ కుష్టు నిర్మూలన కార్యక్రమాలపై అవగాహన కల్పించండి : వనపర్తి జిల్లా కలెక్టర్ షేక్‌యాస్మిన్‌భాష



వైద్యశాఖ సిబ్బందితో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాష

**వనపర్తి ప్రతినిధి, నవంబర్ 28 ప్రభాతవార్త:** డిసెంబర్ 6వ తేదీ నుండి 22వ తేదీ వరకు జాతీయ కుష్టు నిర్మూలన ప్రచార కార్యక్రమం నిర్వహించనున్నట్లు ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాష సంబందిత అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడిఓసీ ప్రజావాణి సంమావేశ మందిరంలో జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో జాతీయ కుష్టు నిర్మూలన కార్యక్రమం పై ఆమె సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డిసెంబర్ 6వ తేదీ నుండి 22వ తేదీ వరకు కుష్టు వ్యాధిగ్రస్తులను గుర్తించేందుకు ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు. కుష్టు వ్యాధి ఒక సామాన్యమైన వ్యాధి అని చర్మం పై గోధుమ వర్ణంలో బారిన మచ్చలు రావడం జరుగుతుందని ఇవి గుర్తించిన వెంటనే ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాలలో ఉచిత చికిత్స పొందాలని ఆమె సూచించారు. ప్రారంభ దశలోనే గుర్తించి, ఔషదాలు తీసుకున్నట్లయితే అంగవైకల్యంను అరికట్టవచ్చునని ఆమె తెలిపారు. అనంతరం టీబీరహిత సంవత్సరం 200గా మార్చేందుకు అవగాహన కల్పించాలని ఆమె తెలిపారు. ప్రతి గ్రామ పంచాయితీలలో టామ్ టామ్ వేయించాలని, వైద్య శాఖ ద్వారా అవగాహన చేపట్టాలని ఆమె సూచించారు. ప్రజా ప్రతినిధులు గ్రామ సర్పంచులు అందరు ప్రజలందరికి అవగాహన కల్పించాలని కుష్టు వ్యాధి నిర్మూలనకు ప్రతి ఒక్కరు సహకరించాలని ఆమె సూచించారు. అనంతరం జాతీయ కుష్టు నిర్మూలన కార్యక్రమం గోడ పత్రికను ఆమె విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ వేణుగోపాల్, ఆర్డీఓ పద్మావతి, జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డా.రవిశంకర్, ఏఓ డా.సాయినాథ్, జిల్లా అధికారులు పాల్గొన్నారు.


కుష్టు వ్యాధి నిర్మూలన గోడపత్రికను విడుదల చేస్తున్న దృశ్యం

# 548వ హజ్రత్ సయ్యద్ షా అహ్మద్ ఖతాల్ హుస్సేనీ అష్రఫీ ఉర్సు ఉత్సవాలు


మాట్లాడుతున్న మత పెద్దలు

**నారాయణపేట, నవంబరు 28 ప్రభాతవార్త:** 548వ ఉర్సు హజ్రత్ సయ్యద్ షా అహ్మద్ ఖతాల్ హుస్సేని అష్రఫి కొల్లంపల్లి దర్గాలో మూడు రోజులపాటు ఉర్సు ఉత్సవాలు జరగనున్నాయని కొల్లంపల్లి దర్గా పీఠాధిపతి సయ్యద్ షాహ్ జలాల్ హుస్సేనీ అశ్రఫి నేడు ఒక ప్రకటనలో తెలిపారు. నవంబర్ 29 మంగళవారం 21వ సర్వధర్మ సమ్మేళనం 548వ ఉర్సు షరీఫ్ హజ్రత్ మఖ్దూం ఖ్వాజా సయ్యద్ షా అహ్మద్ ఖతాల్ హుస్సేని అష్రఫీ జలాలీ నారాయణపేట జిల్లా కొల్లంపల్లి దర్గాలో నవంబర్ 29వ తేదీ మంగళవారం ఉదయం 11 గం.ల నుండి మధ్యాహ్నం 2 గం.ల వరకు దర్గా ఆవరణలో 21వ సర్వధర్మ సమ్మేళనం జరగనుంది. కార్యక్రమంలో గుర్మిట్కల్ పీఠాధిపతి పూజ్యశ్రీ శాంతవీర మురుగ రాజేంద్ర మహాస్వామి, షాపూర్ పీఠాధిపతి పూజ్యశ్రీ గురుపాడా మహాస్వామి, నేరేడుగం పీఠాధిపతి శ్రీ పంచమసిద్ధలింగ మహాస్వామి, చీరగాల్లీ పీఠాధిపతి సిద్ద బసర కబీర మహాస్వామి, రాయచూర్ దర్గా పీఠాధిపతి సయ్యద్‌షా, అశ్రఫ్ రాజా, సయ్యద్ జాజల్ హుస్సేనీ, శమీమ్ కోయిలకొండ పీఠాదిపతి, మౌలానా అబ్దుల్ నాసిర్ మజారి ఫౌండర్, అధ్యక్షులు సత్య సందేశ్, ఫాదర్ డా.జి.ఎం రాజానందం, ఫౌండర్, చైర్మన్, రాష్ట్ర హోంశాఖ మంత్రి మహమూద్ అలీ, రాష్ట్ర ఎక్సైజ్‌శాఖమంత్రి డా.వి. శ్రీనివాస్‌గౌడ్, ఎంపి శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా పరిషత్ చైర్మన్ వనజమ్మ, మైనార్టీ జాతీయ కమిషన్ సభ్యురాలు న్యూఢిల్లీ శహాజాది బేగం, ఎస్. రాజేంద్రరెడ్డి, నారాయణపేట ఎమ్మెల్యే రాజేంద్రరెడ్డి, మక్తల్ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి, నాగన్నగౌడ్, తెలంగాణ ఫైనాన్స్ చైర్మన్ డిసిసిబి, మహ్మద్ హనీఫ్ అలీ, సెంట్రల్‌వక్ఫ్ కౌన్సిల్ సభ్యులు, జిల్లా కలెక్టర్ కోయశ్రీహర్ష, జిల్లా ఎస్పీ వెంకటేశ్వర్లు, గందె అనసూయ చంద్రకాంత్, మున్సిపల్ చైర్మన్‌తో పాటు ఇతర మతాల వారు పాల్గొననున్నారు.

# వైభవంగా అయ్యప్పస్వామి పడిపూజ

### ● ఘనంగా అయ్యప్ప స్వాముల శోభాయాత్ర


శోభాయాత్రలో అయ్యప్పస్వామి చిత్రపటాన్ని తీసుకువస్తున్న అయ్యప్ప స్వాములు

**దేవరకద్ర, నవంబరు 28 ప్రభాతవార్త:** దేవరకద్ర పట్టణంలో సోమవారం అయ్యప్ప స్వాము పడిపూజ కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. స్థానిక ప్రసన్నాంజనేయస్వామి ఆవరణలో ఈ పవిత్ర పూజా కార్యక్రమాన్ని కన్నుల పండువగా నిర్వహించారు. ంగా ధర్మశాస్త్రానుసారం వివిధ రకాల పూలతో అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే పడిపూజ కార్యక్రమాన్ని కూడా నిర్వహించారు. గురుస్వామి కరణం రాజు స్వామి ఆధ్వర్యంలో జరిగిన ఈ పూజా కార్యక్రమానికి పట్టణానికి చెందిన అయ్యప్ప స్వాములతో పాటు వివిధ గ్రామాలకు చెందిన అయ్యప్ప స్వాములు అధికసంఖ్యలో హాజరయ్యారు. ఈసందర్భంగా అయ్యప్ప స్వాములు, భక్తులు ఆలపించిన అయ్యప్ప స్వామి దైవభక్తి గీతాలు చూపరులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. అయ్యప్పస్వామ పడిపూజలో అయ్యప్ప స్వాములు భక్తి పారవశ్యంతో పులకించిపోయారు.

**ఘనంగా అయ్యప్ప స్వాముల శోభాయాత్ర..**

దేవరకద్రలో సోమవారం అయ్యప్పస్వామి పడిపూజా కార్యక్రమాన్ని పురస్కరించుకుని ముందుగా దేవరకద్ర పట్టణంలో అయ్యప్ప స్వాముల శోభాయాత్ర కార్యక్రమాన్ని కూడా ఘనంగా నిర్వహించారు. సన్నాయి, వాయిద్యాలు, భక్తుల హరినామస్మరణ, అయ్యప్ప స్వాముల దైవభక్తి గీతాలాపనల మధ్య ఈ శోభాయాత్ర ముందు కదిలింది. ఈ యాత్రకు పట్టణ ప్రజలు అడుగడుగునా నీరాజనాలు పలికారు. శోభాయాత్ర వచ్చే మార్గంలో పట్టణ ప్రజలు నిండు బిందెలతో నీళ్లు పోసి ఘనంగా స్వాగతంపలికారు. ఈ శోభాయాత్రలో అయ్యప్పస్వామి పల్లకిసేవ కార్యక్రమాన్ని కూడా నిర్వహించారు. ఈ సందర్భంగా పల్లకిలో స్వామివారి విగ్రహాన్ని ఉంచి పట్టణ పుర వీధుల గుండా ఊరేగించారు. రకరకాల పూలతో సర్వాంగ సుందరంగా పల్లకిలోని అయ్యప్ప స్వామి విగ్రహాన్ని రకరకాల పూలతో సర్వాంగ సుందరంగా ముస్తాబు చేశారు. ఈ సందర్భంగా పట్టణంలోని వివిధ ప్రాంతాలలో స్వామివారికి పట్టణ ప్రజలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అయ్యప్పస్వామి పడిపూజ కార్యక్రమంతో దేవరకద్ర ఒక్కసారిగా పవిత్ర వాతావరణం నెలకొంది.




## మహబూబ్‌నగర్‌లో జరిగే బహిరంగ సభను విజయవంతం చేస్తాం

**వనపర్తి రూరల్, నవంబర్ 28 ప్రభాతవార్త:** మహబూబ్‌నగర్ లో జరిగే బహిరంగ సభకు వనపర్తి నియోజకవర్గంలోని వనపర్తి మండలం నుంచి జన సమీకరణ కొరకు టీఆర్ఎస్ నాయకులు వనపర్తి మండలంలోని గ్రామాలలో పర్యటించారు. ఈ సందర్భంగా జిల్లా శిక్షణ తరగతుల అధ్యక్షులు పురుషోత్తం రెడ్డి మాట్లాడుతూ మహబూబ్‌నగర్ లో డిసెంబర్ 4వ తేదీన జరిగే బహిరంగ సభను విజయవంతం చేస్తామని తెలిపారు. వనపర్తి మండలంలోని మెంటపల్లి, కడుకుంట్ల, పెద్దగూడెం, కిష్టగిరి, పెద్దగూడెం తాండ, నాచహల్లి గ్రామాలలో పర్యటించి ఆ గ్రామాలకు సంబందించిన టీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులతో సమావేశమై డిసెంబర్ 4వ తేదీన జరిగే బహిరంగ సభకు అన్ని గ్రామాల నుంచి పెద్ద మొత్తంలో జనం తరలిరావలసిందిగా మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఆదేశాలను తెలిపారు. ఈ సందర్భంగా అన్ని గ్రామాలలో ప్రజలు నాయకులు, స్వచ్ఛందంగా తరలిరావడానికి సముఖత వ్యక్తం చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో రాజనగరం సింగిల్‌విండో వైస్ చైర్మెన్ రఘువర్ధన్ రెడ్డి, ఎంపీటీసీ ధర్మ నాయక్, మండల యువత, అధ్యక్షులు చిట్యాల రాము తదితరులు పాల్గొన్నారు.

## మనిగిళ్ల సర్పంచ్ ఇంట్లో విషాదం

### ● రోడ్డు ప్రమాదంలో సర్పంచ్ మామ గోపాల్‌రెడ్డి మృతి

**పెద్దమందడి, నవంబర్28 ప్రభాతవార్త:** మండల పరిధిలోని మనిగిళ్ల సర్పంచ్ మేరెడ్డి సరిత తిరుపతి రెడ్డి ఇంట్లో విషాదం చోటు చేసుకుంది. ఆమె భర్త తండ్రి మేరెడ్డి గోపాల్ రెడ్డి (63)రోడ్డు ప్రమాదంలో ఆదివారం రాత్రి మృతి చెందాడు. ఆదివారం కుటుంబ సభ్యులతో కలిసి నాయినోనిపల్లి మైసమ్మ దగ్గరికి వెళ్లి మొక్కులు తీర్చుకొని తిరిగి వస్తుండగా రోడ్డు ప్రమాదానికి గురయ్యారు. వెంటనే నాగర్‌కర్నూల్ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తుండగా మృతి చెందాడు. సోమవారం గ్రామంలో గోపాల్ రెడ్డి అంత్యక్రియలు నిర్వహించారు. మండలంలోని ప్రజాప్రతినిధులు, వివిధ గ్రామాల టీఆర్ఎస్, కార్యకర్తలు, నాయకులు అంత్యక్రియల్లో పాల్గొని గోపాల్‌రెడ్డి కి నివాళి అర్పించారు.

## వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చకపోతే ఉద్యమం తప్పదు

### వాల్మీకి సంఘం నాయకులు మాజీ వైస్ ఎంపీపీ సాక వెంకటయ్య



**పెద్దమందడి, నవంబర్ 28 ప్రభాత వార్త:** వాల్మీకులను ఎస్టీ జాబితా లో చేర్చేదాకా ఉద్యమం చేస్తామని వాల్మీకి సంఘం రాష్ట్ర నాయకులు పెద్దమందడి మాజీ వైస్ ఎంపీపీ, వెల్టూరు గ్రామానికి చెందిన సాక వెంకటయ్య అన్నారు. గత కొన్ని రోజులుగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వాల్మీకులు ఆందోళనల కార్యక్రమాలు చేపడుతున్న ప్రభుత్వాలు స్పందిచడం లేదని చెల్లప్ప కమిషన్ ఇచ్చిన సిఫారసులను వెంటనే అమలు చేసి వాల్మీకులను ఎస్టీ లుగా గుర్తించాలని ఆయన ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. దేశంలోని కొన్ని రాష్ట్రాల్లో వాల్మీకులు ఎస్టీ జాబితా ద్వారా రిజర్వేషన్ ఫలాలు పొందుతున్నారని తెలంగాణ లో మాత్రం వాల్మీకులకుతీరని అన్యాయం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు.